APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 25 ఫిబ్రవరి 2026 | సంపుటి : 17 | సంచిక : 169 | పేజీలు : 12 | వెల : 5/-



## వైరాలో భారీగా గంజాయి పట్టివేత

2 లో..



## ప్రపంచం మిది, మది, యువకులది - మల్లోజుల వేణుగోపాల్..



- ఉద్యమం కొందరికి వ్యాపారంగా మారిందని అనడం నిజమే..
- తెలంగాణ రాష్ట్రంలో 2003 నుంచి మావోయిస్ట్ పార్టీ లేదు..
- హిడ్మా మరణం అధినాయకత్వం తప్పిదం కాదంటారా..
- పాణి కాపాడుతారా?, వేణు కాపాడుతారా?, వరవర రావు కాపాడుతారా?..

పెద్దపల్లి జిల్లాలో మల్లోజుల మధురమ్మ వెంకటయ్య దంపతుల చిన్న కుమారుడు మొన్నటి వరకు భారత్ మావోయిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఇండియన్ మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉండిన మాజీ మావోయిస్ట్ మల్లోజుల వేణుగోపాల్, అలియాస్ సోను, అభయ్ అక్టోబర్ 15వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. గడిచిన నాలుగు నెలలుగా మహారాష్ట్ర గాడ్చిరోలి పోలీసుల పర్యవేక్షణలో ఉన్న వేణుగోపాల్ హిందీ, మరాఠీ మీడియాలో మాత్రమే ఒక్కటి రెండు సార్లు కనిపించారు. రాడికల్ విద్యార్థి సంఘంతో కళాశాలలు, యూనివర్సిటీలు మొదలు ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలో ముఖ్యంగా కార్మిక, గిరిజన ప్రాంతాల్లో పోరు చేస్తూ గ్రామాల్లో విప్లవ బీజాలు నాటిన వేణుగోపాల్ మొదటిసారి తెలుగు దినపత్రిక నీలగిరివార్త తో మాట్లాడారు. ప్రభుత్వం చెబుతున్న అర్బన్ మావోయిజం, సింగరేణి ప్రాంతంలో మావోయిస్టుల పేరుతో చేస్తున్న అవినీతిపై ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం ఇచ్చారు.


2 లో..



### హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్

- 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్

2 లో..



### కన్నతల్లి కర్కశం

- రెండునెలల చిన్నారి కిరాతక హత్య
- కట్టెల పొయ్యిలో వేసి హతం

2 లో..



### అంబర్‌పేటలో తీవ్ర విషాదం

- కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య
- హోటల్ నడుపుతూ దర్జాగా బతుకుతున్న కుటుంబం
- ఆర్థిక సమస్యలే కారణమంటూ సూసైడ్ నోట్
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

2 లో..

## రేవంత్‌రెడ్డీ.. మళ్లీ చిప్పకూడు తప్పదు!

- సీఎంకు సవాల్ విసిరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్‌కు బీఆర్ఎస్ బలగం పరామర్శ
- కాంగ్రెస్ నేతల అరాచకాలను ఇక సహించేది లేదని హెచ్చరికలు
- మా నేతలను జైలులో పెడితే భయపడబోమని కేటీఆర్ స్పష్టీకరణ
- మున్సిపల్ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని మండిపాటు
- అధికార పార్టీకి నేడు వత్తాసు పలికిన వారిని వదిలేదన్న కేటీఆర్





**ఆదిలాబాద్, నీలగిరివార్త :** ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు... జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో 6నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని

మిగతా 2వ పేజీలో..



పరిశీలించిన హరీష్ రావు

## రెండేళ్లుగా దేవాదుల నుంచి ఒక్క ఎకరా పారలేదు

- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను


2 లో..

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు.




## అన్నలు... అడవి ఖాళీ!

- మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ
- డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు
- లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న
- 40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు
- వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి
- ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్ర నేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె

మిగతా 2వ పేజీలో..



### గణపతి అన్న జాడ దొరికింది?

- నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు
- నడవ లేని స్థితిలో ఉన్నట్లు సమాచారం
- రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నం

2 లో..

## త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

- ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా
- తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'
- 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ - ప్యూర్ - రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామన్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి

మిగతా 2వ పేజీలో..

## జగన్ హయాంలో కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు

- ఏపీ అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- ఐదేళ్లలో 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగం
- రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ
- కల్తీపై ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టు ఆధారమని వెల్లడి
- 'మహాపాపం' పేరిట లడ్డూ కల్తీపై పీపీ ప్రజెంటేషన్



**అమరావతి, నీలగిరివార్త :** వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'మహాపాపం' పేరిట వైకాపా హయాంలో లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది. అందుకే ఏక సభ్య కమిటీ వేయాలని నిర్ణయించాం. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారు. 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా

మిగతా 2వ పేజీలో..



## జిహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

- ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం
- భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో కరీంనగర్ మేయర్ పీఠం గెలిచాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్, నీలగిరివార్త :** జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో

మిగతా 2వ పేజీలో..



## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు
- పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, నీలగిరివార్త :** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా

మిగతా 2వ పేజీలో..

నీలగిరి వార్త
బుధవారం
25- 02- 2026

# అంబర్‌పేటలో తీవ్ర విషాదం

**కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య**



**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతులను భర్త రామరాజు (55),ఆయన భార్య మాధవి (50), కుమారుడు శశాంక్ (24)గా గుర్తించారు. తొలుత మాధవిని రామరాజు, శశాంక్ ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం వారిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. హోటల్ వ్యాపారంలో నష్టం, అప్పుల వారి వేధింపులతో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. వీరు ఎన్నో ఏళ్లుగా హోటల్ బిజినెస్ చేస్తున్నారు. కానీ ఏం కష్టం వచ్చిందో తెలియదు? అర్ధాంతరంగా ఈ కుటుంబం తనువు చాలించింది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. తమ మృతికి ఆర్థిక భారం కారణం అంటూ సూసైడ్ నోట్ రాశారు. నిజంగానే వ్యాపారంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయా? లేక పరువు పోతుందేమోనన్న భయంతో ముగ్గురు సూసైడ్‌కు పాల్పడ్డారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

# రేవంత్‌రెడ్డీ.. మళ్లీ చిప్పకూడు తప్పదు!

**మొదటిపేజీ తరువాయి..**

కేటీఆర్ ఆరోపించారు.ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినం దుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు.

# అన్నలు.. అడవి ఖాళీ!

**మొదటిపేజీ తరువాయి..**

నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూద్వారా పార్టీలోచేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ (సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్( తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

# రెండేళ్లుగా ఒక్క ఎకరా పారలేదు

**మాజీ మంత్రి హరీష్ రావు**

**వరంగల్, నీలగిరివార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో దేవాదుల నుంచి ఒక్క ఎకరా భూమినీ సేకరించలేదని, సాగునీరూ అందించలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. మంత్రుల మాటలకు, సీఎం మాటలకు పొంతన లేదన్నారు. ఈ ప్రభుత్వానికి డేట్‌లు, డెడ్‌లైన్‌లు మాత్రమే మారుతున్నాయని హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి విరుచుకుపడ్డారు. మంగళవారం వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను మాజీ మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్‌ను తాము సందర్శించిన వెంటనే సీఎం రివ్యూ చేశారని.. తాము తట్టిలేపితేనే సీఎం నిద్ర లేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్ట్ మొదటి ప్రాధాన్యమని చెబుతూనే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. గోదావరి నీళ్లను పొలాలకు మళ్లించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. కాంగ్రెస్ ఏమీ చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీలో కెమెరా తిప్పకుండా, మైక్ కట్ చేయకుండా చర్చించే దమ్ము సీఎంకు ఉందా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిపై నిర్లక్ష్యం చేయవద్దని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్‌కు పేరు వస్తుందని పనులు చేయట్లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి ప్రారంభం కావట్లేదని విమర్శించారు. రెండేళ్లు ఓపిక పట్టామని.. ఇక నిలదీస్తామని, గల్లా పట్టి అడుగుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ నిరసన దీక్షలకు దిగుతుందని వార్నింగ్ ఇచ్చారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఏడాదిన్నరగా గుండె శస్త్ర చికిత్సలు ఆగిపోయాయని తెలిపారు. ఎంజీఎంలో 3 ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు పెట్టామని, ఇప్పుడు ఒక్కటి కూడా పనిచేయట్లేదని ఆయన విమర్శలు గుప్పించారు.

# కన్నతల్లి కర్కశత్వం

**రెండునెలల చిన్నారి కిరాతక హత్య.. కట్టెల పొయ్యిలో వేసి హతం**

**హైదరాబాద్ :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరి గింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# వైరాలో భారీగా గంజాయి పట్టివేత


**ఖమ్మం, నీలగిరివార్త :** ఖమ్మం జిల్లా వైరాలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా రవాణా అవుతున్న 101.2 కిలోల ఎండు గంజాయితో పాటు 2.7 కిలోల హాషీష్ ఆయిల్‌ను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ అనుమాస్పదంగా ఉన్న హర్యానా నెంబర్ ప్లేట్ కలిగిన కారును ఆపి చెక్ చేసింది. తనిఖీల్లో గంజాయి, హ్యాషిష్ ఆయిల్ బయటపడింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన మహమ్మద్ అస్లాంను పోలీసులు అరెస్ట్ చేశారు. కారు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వైరా ఎక్సైజ్ స్టేషన్‌కు నిందితుడిని అప్పగించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల విలువ సుమారు 67.20 లక్షల రూపాయలుగా తెలుస్తోంది.

# ప్రపంచం మిది, మది, యువకులది

**- మల్లోజుల వేణుగోపాల్..**



- ఉద్యమం కొందరికి వ్యాపారంగా మారింది అనడం నిజమే..
- తెలంగాణ రాష్ట్రంలో 2003 నుంచి మావోయిస్ట్ పార్టీ లేదు..
- హిడ్మా మరణం అధినాయకత్వం తప్పిదం కాదంటారా..
- పాణి కాపాడుతారా?, వేణు కాపాడుతారా?, వరవర రావు కాపాడుతారా?..




పెద్దపల్లి జిల్లాలో మల్లోజుల మధురమ్మ వెంకటయ్య దంపతుల చిన్న కుమారుడు మొన్నటి వరకు భారత్ మావోయిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఇండియన్ మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉండిన మాజీ మావోయిస్ట్ మల్లోజుల వేణుగోపాల్, అలియాస్ సోను, అభయ్ అక్టోబర్ 15వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. గడిచిన నాలుగు నెలలుగా మహారాష్ట్ర గాడ్చిరోలి పోలీసుల పర్యవేక్షణలో ఉన్న వేణుగోపాల్ హిందీ, మరాఠీ మీడియాలో మాత్రమే ఒక్కటి రెండు సార్లు కనిపించారు. వేణుగోపాల్ తండ్రి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామ్యం కావడం, పుచ్చలపల్లి సుందరయ్య ముఖ్య అనుచరుడిగా ఉన్నారు. వెంకటయ్య తండ్రి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా నాగపూర్ కేంద్రంగా జరిగిన అనేక ఉద్యమాలలో ఉన్నట్లు తెలుస్తోంది. భారత్ ప్రభుత్వం వెంకటయ్యను స్వాతంత్ర సమర యోధుడిగా గుర్తించి ఎనిమిది ఎకరాల భూమి ఇవ్వడం ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద ముంపుకు గురికావడంతో నష్టపరిహారం కోసం అధికారుల చుట్టూ తిరిగి వేణుగోపాల్ తల్లి మధురమ్మ అలసిపోయింది. తెలంగాణలో జరిగిన సభలు సమావేశాలు మొదలు ఉద్యమాల వరకు తన అన్న మల్లోజుల కోటేశ్వరరావుతో కలిసి పాఠశాల విద్యార్థి దశలో వేణుగోపాల్ భాగస్వామ్యం అయ్యారు. రాడికల్ విద్యార్థి సంఘంతో కళాశాలలు, యూనివర్సిటీలు మొదలు ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలో ముఖ్యంగా కార్మిక ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో పోరు చేస్తూ గ్రామాల్లో విప్లవ బీజాలు నాటిన వేణుగోపాల్ మొదటిసారి తెలుగు దినపత్రిక నీలగిరి వార్తతో మాట్లాడారు. ప్రభుత్వం చెబుతున్న అర్బన్ మావోయిజం, సింగరేణి ప్రాంతంలో మావోయిస్టుల పేరుతో దేశాన్ని నాశనం చేస్తున్న అవినీతి అక్రమాల పై ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం ఇచ్చారు.

**ప్రశ్న : సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో రెండు దశాబ్దాలుగా కొందరు మావోయిస్టుల పేరిట ఆర్థికంగా రాజకీయంగా ఎదిగి ప్రభుత్వ పెద్దలను గుప్పెట్లో పెట్టుకొని అవినీతి అక్రమాలతో ప్రజలను నిరంతరం పీడనకు గురి చేయడం మీకు తెలియదంటారా?..**




**వేణు :** లొంగిపోయిన మావోయిస్టులు లేదా పార్టీకి ప్రత్యక్షంగా పరోక్షంగా రహస్యంగా కమిట్మెంట్‌తో సహకారం అందించిన వాళ్లు చేస్తున్నారని అనడం మా దృష్టికి రాలేదు. అవినీతి అక్రమాల ఘటనలు కోల్ బెల్ట్ వ్యాప్తంగా జరుగుతున్నట్లు తెలుస్తుంది అం దుకు అక్కడ మా పార్టీ లేకపోవడమే ప్రధాన కారణం. ఎక్కడైనా పార్టీ పనిచేస్తున్న చోట ప్రతిదీ తన కను సైన్యంలో జరిగినప్పుడు దానిని పార్టీ నియంత్రించడం లేదా తన వైఖరిని ప్రకటించడం జరుగుతుంది. మా పార్టీ పేరు మీద చాలామంది చాలా చోట్ల ఇలా చేస్తూ ఉండడం మాకు తెలిసింది. మా పేరు మీద మమ్మల్ని ఉపయోగించుకుంటూ కోల్‌బెల్ట్‌లో అరాచకాలకు పాల్పడుతూ, చాలా రకాల వ్యాపారాలు చేసుకోవడం క్షమించరానిది.

**ప్రశ్న : కోల్ బెల్ట్‌లో పార్టీ లేదని చెబుతున్నారు. తెలంగాణ పోలీస్ సైతం పార్టీ లేదని చెప్పడం వింటున్నాం. కానీ కరపత్రాల పేరిట స్వార్థ ప్రయోజనాల రాజకీయాలు ఎందుకు జరుగుతున్నాయి?..**




**వేణు :** ఇటీవల నాతో కొందరు మిత్రులు, విప్లవ అభిమానులు, పార్టీ లేదని బాధ పడేవారు మాట్లాడుతూ సమాజంలో కొందరు ప్రచారంలో ఉన్న వ్యక్తులు తమ హోదా పెంచుకోవడం కోసం, తమ స్వార్థ, ఆర్థిక ప్రయోజనాల కోసం ఇప్పుడే మావోయిస్ట్ అన్న తో మాట్లాడి వస్తున్న అంటూ కొందరు ప్రచారం చేసుకోవడం గురించి వింటున్న అంటూ విచారం వ్యక్తం చేశారు. ఇలాంటివి చాలా జరుగుతున్నాయి వాటిమీద పార్టీ వైఖరి ప్రదర్శించే స్థితి కూడా లేకపోవడం పార్టీ దృష్టికి రాకపోవడం మా స్థితి, ప్రజల ముందుకు వెల్లి హోదా గౌరవం పెంచుకోవడం కొందరికి కలిసివస్తుంది. మేము ఉత్తర గడ్చిరోలిలో దెబ్బ తిన్నం దక్షిణ గాడ్చిరోలిలో బలంగా ఉండే అలాంటి సమయంలో ఉత్తర గడ్చిరోలిలో కొందరు పార్టీ పోస్టర్లు, బ్యానర్లు వేయడం జరిగింది వారు ఎవ్వరో అలా ఎందుకు చేశారో కూడా తెలియదు. కొందురు ప్రతిదీ సరుకు చేస్తున్నారు ఇది చాలా దురదృష్టకరం ప్రతిదీ వ్యాపారం చేస్తున్నారు. పార్టీ పేరుతో అలా చేయడం దీన్ని కచ్చితంగా అందరూ ఖండించాలి. 2003 తర్వాత తెలంగాణలో పార్టీ లేదు మది పార్టీ అని చెప్పుకోవడానికి ఎంత ధైర్యం ఉండాలి, 2008 దేశ వ్యాప్తంగా నిషేధిత జాబితాలోకి మా పార్టీ చేరింది. తెలంగాణలో అయితే 1992 నుండి నిషేధం విధించి ఉండటం కొన్ని కొన్ని సందర్భాల్లో నిషేధం ఎత్తివేయడం జరిగింది. కొందురు బోగస్ వ్యక్తులు విప్లవాన్ని వ్యాపారంగా చేసుకొని ప్రయోజనాలు నెరవేర్చుకుంటున్నారు. తెలంగాణలో మాకోసం పని చేసే వాళ్ళు వెళ్ల మీద లెక్కపెట్టి శక్తులు, వ్యక్తులు మాత్రమే అత్యంత రహస్యంగా పనిచేస్తారు. ఎమ్మెల్యేలు కావచ్చు మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు కావచ్చు స్వార్థ ప్రయోజనాల కోసం దశాబ్దాలుగా పార్టీ కరపత్రాలతో లబ్ధి పొందటం దుర్మార్గపు ఘటన. ఇదంతా ప్రభుత్వం దృష్టికి వెళ్తుందో లేక ప్రభుత్వ పెద్దలు ఇందులో కుమ్మక్కై జరుగుతుందో మాకు ప్రస్తుతం సమాచారం లేదు. ప్రజలు చైతన్య వంతులు వారిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి ఆది అందరి బాధ్యత.

**ప్రశ్న : పౌర హక్కుల సంఘం చర్చలు జరపాలని కోరారు చర్చల పై మీ అభిప్రాయం ఏమిటి ?..**

**వేణు :** పార్టీ పరిస్థితులు తెలుసుకోకుండా, పాలకవర్గాలు అనుసరిస్తున్న వైఖరి తెలియకుండా, బలాబలాలు, బలహీనతలు సరిగా అంచనా వేయకుండా కేవలం చర్చల పేరిట కాలయాపన కార్యక్రమం తప్ప మరొకటి కాదు. విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు అందులో ఏ చర్య లేదు, ఏ ప్రయత్నం లేదు అనేది స్పష్టం..

**ప్రశ్న : మావోయిస్ట్ రాజకీయాలు ముగిసాయి ఇక మీ ప్రయాణం ఏమిటి?**

**వేణు :** పీడిత ప్రజలతో నా ప్రయాణం ఉంటుంది. బాధితులు, పీడితులు, అంటూ వ్యత్యాసం లేదు ప్రాంతాలతో నాకు సంబంధం లేదు దేశ వ్యాప్తంగా ఇప్పుడు పార్టీ లేదు. గడ్డి వేర్ల ప్రజల వద్దకు మేము వెళ్తాం, మాకు హద్దులు లేవు. ఫ్రమ్ ది బిగ్నింగ్ మేము ప్రజా పునాదిని కోల్పోయాం. తిరిగి నిర్మిస్తాం ఆ దిశగా ముందుకు వెళ్తాం.

**ప్రశ్న : యువతను ఉద్యమానికి ఎగుమతి చేస్తున్న వ్యక్తులు వారి కుటుంబ సభ్యులను ఎందుకు పంపించారు ?..**

**వేణు :** విప్లవం పీడితులకు అవసరం, ఆ భావజాలంతో చైతన్యంతో యువత ఉద్యమం బాటలోకి వస్తారు.

**ప్రశ్న : మునుముందు మీ నుండి యువతకు ఎలాంటి ప్రాధాన్యత ఉంటుంది?..**

**వేణు :** ఈ ప్రపంచం మిది మది యువకులది మనందరిదని ఎప్పుడో మహోపాధ్యాయ చెప్పారు. ఈ ప్రపంచం యువతరానికి సొంతం. యువతను కాదని ఎవ్వరు ఏమి చేయలేరు. యువకులకు ముందు ఉంట అంతిమంగా యువకులతో కలిసి ప్రజలతో ఉంటాం.

**ప్రశ్న : ఢిల్లీలో ప్రధాని మోదీకి, అడవిలో మీకు రక్షణ లేకుండా పోయిందని వింటున్నాం మరి దేశంలో యువతకు రక్షణ ఉందంటారా?..**

**వేణు :** యువతరానికి రక్షణ లేకుండా పోవడం అనేది సమస్య లేదు, పోరాడే శక్తి యువతది అందుకే యువతను క్రిమినలైజ్ చేస్తున్నారు. పోరాడే శక్తి యువకుల దగ్గర ఉంటుంది, ప్రపంచాన్ని మార్చే శక్తి యువకుల దగ్గర ఉంటుంది. అందుకే యువత లక్ష్యంగా తప్పుదారి పట్టించడం, వ్యసనాల వైపు మార్లించడం జరుగుతుంది యువతను జాగృతం చేయాలి ఇది అందరి కర్తవ్యం.

**ప్రశ్న : వేణుగోపాల్, వాసుదేవ రావు, బండి ప్రకాష్, అప్పాసీ నారాయణ, పుల్లూరి ప్రసాద్, తిప్పిరి తిరుపతి, మల్ల రాజిరెడ్డి, దామోదర్, నరసింహా రెడ్డిల లొంగుబాటు పరంపరలో లభిస్తున్న ప్రభుత్వాల ఆదరణ హిడ్మాకు ఎందుకు లభించలేదు?.**

**వేణు :** ఉద్యమానికి సంబంధించిన పరిణామాలలో శాంతి వార్తలు, చర్చలకు ఆయుధాలతో చర్చలు లేవు అంటూ 2009లో అప్పటి కేంద్ర మంత్రి చిదంబరం మొదట చెప్పారు. అప్పటి నుండి ఆయుధాలు విడువవద్దు చర్చలకు వెళ్ళవద్దు అని 2024 నవంబర్ వరకు మా పార్టీ స్టాండ్ తీసుకుంది. అనంతరం చర్చల పై మా అభిప్రాయలను జనరల్ సెక్రటరీ నంబల కేశవ రావు బ్రతికి ఉన్నప్పుడు అయిన ముందు పెట్టడం జరిగింది. అయిన బయట పెట్టకపోవడం మా సీసీ సభ్యులతో నెలరోజుల పాటు సమయం కావాలని అడగటం ఆ తర్వాత హోం మంత్రి అమిత్ షా ముందు పెడదామని అన్నారు. హోం మంత్రి గడువు ఇస్తారా? అమిత్ షా ఎందుకు ఇస్తారండి?. ఉన్న బలగాలను మూడు బలగాలుగా చేసి ఎవరికి వారు తమ సొంత పూచిక మీద బయటకు వెళ్లాలని పార్టీకి సంబంధం లేదని చెప్పడం జరిగింది. బంధువులు లేదా మిత్రుల వద్ద ఎక్కడికైనా పంపుదాం, రెండో పార్ట్ ను ఇతర రాష్ట్రాలకు పంపడం, మూడోవ బలగాలను అతి తక్కువ మంది దండకారణ్యంలో ఉండాలని తిప్పరి తిరుపతి ఈ నిర్ణయం చేశారు. ఆ నిర్ణయంలో భాగంగానే హిడ్మను బయటకు పంపించారు. హిడ్మా ఒక్కరే వెళ్లలేదు తన వెంట 50 మంది ఉన్నారు. ఎవరు కాపాడుతారు పాణి కాపాడుతారా? వేణు కాపాడుతారా ?. వరవరరావు కాపాడుతారా ఎవరండీ ఎవరు కాపాడుతారు? ఎవరి మీద ఆధారపడి వెళ్ళాలి ఎక్కడ ఉందండీ అర్బన్ మావోయిజం ?ఎవ్వరు కాపాడలేరు వాళ్లంతా మేధావులు, కళాకారులు, రచయితలు వాళ్ళ రంగాలు వేరు అండి. ఎవ్వరి కాళ్ళ మీదో పడాలి, అందులో భాగంగానే హిడ్మ టెకేధార్ ను కలవడం కారణంగా హిడ్మా మరణం జరిగింది. ఈ తీర్మానం చేసిన వాళ్ళదే కదా ఈ తప్పు. నా అభిప్రాయం స్పష్టంగా చెప్పడంతో నన్ను వ్యతిరేకించడం, నా నుండి ఆయుధాలు తీసుకోవాలని ఆదేశించడం, అన్నిరకాలుగా నా పై తప్పుడు ప్రచారం చేయడం, నా పై దాడి చేసే ప్రయత్నం చేయడం జరిగింది. ఇక లొంగుబాటు ఎక్కడైతే ఏమిటి లొంగిపోయే వారికి ఆ ప్రభుత్వం అయిన ఈ ప్రభుత్వం అయిన మమ్మల్ని ఒక్కరు వ్యతిరేకించడం, మరొక్కరు నెత్తిన పెట్టుకోవడం వంటిది ఏమి ఉండదు.






# త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

**మొదటిపేజీ తరువాయి..**

పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కై రూట్ ఏరో స్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలో కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు

**మొదటిపేజీ తరువాయి..**

రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పించాడని చంద్రబాబు అన్నారు. గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు. తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు.

# జీహెచ్ఎంసిలోనూ పాగా వేస్తాం

**మొదటిపేజీ తరువాయి..**

మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భాగ్యలక్ష్మి ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గో÷-డలెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి..**

అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

# హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్

**16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్**

**హైదరాబాద్, నీలగిరివార్త :** 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బృందాలతో 16రాష్ట్రాల్లో 10 రోజులపాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదు, 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌లు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# గణపతి అన్న జాడ దొరికింది?

- నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు
- రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నం



**హైదరాబాద్, నీలగిరివార్త :** కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

బుధవారం

25.02.2026


# “నిందితులను కఠినంగా శిక్షించాలి

- రజక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

- ఎల్కతుర్తి రజక సంఘం మండల నాయకుడు బోనగిరి కుమారస్వామి (న్యాయవాది)

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో రజక సంఘం, బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా చోటుచేసుకున్న నవజాత శిశువు మృతి ఘటనకు కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా అడ్వకేట్ బోనగిరి కుమార్ స్వామి మాట్లాడుతూ రెండు నెలల పసిపాప మృతికి కారణమైన ఎనిమిది మందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు కుటుంబంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి, బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ నిరసన కార్యక్రమంలో బండి కుమార స్వామి, బోనగిరి నాగరాజు, నాంపల్లి అశోక్, పాక రమేష్, బోనగిరి ఐలయ్య, బోనగిరి సమ్మయ్య, బోనగిరి రాములు, బోనగిరి మహేందర్, వడ్లకొండ రాజు, మద్రిపల్లి రాజు, బోనగిరి వెంకటేష్, బోనగిరి రవి, వంచనగిరి రాజు, తంగళ్లపల్లి చంద్రయ్య, వడ్లకొండ ప్రవీణ్, గొడిశాల అర్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసి -:ఉపసర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి24**

మునగాల:-విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని సీతానగరం గ్రామ ఉపసర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య సూచించారు. మంగళవారం సీతానగరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు , పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్,ఉజ్వలమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, పాఠశాల క్లాస్ టీచర్ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతి కార్యదర్శి నవిత మూడో వార్డు మెంబర్ పుల్లూరు ఉపేందర్,సీనియర్ జర్నలిస్ట్ పడిశాల నాగరాజు , పడిశాల ఉదయ్, విద్యార్థిని ,విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




# సమస్యలపై స్పందిస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు..అదేవిధంగా ఈరోజు దుండిగల్ సర్కిల్ బహదూర్పల్లి బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు శివ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.




# వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**- నాలుగు దశల్లో రూ.695 కోట్ల మాస్టర్ ప్లాన్ తొలి దశ పనులు**

**2027 మార్చి 31లోపు పూర్తి చేయాలి- నిత్య అన్నదాన సత్రం**

**నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం ప్రకటించిన మంత్రి కొండా సురేఖ**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రులు హైదరాబాద్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు ఆలయ విస్తరణ, అభివృద్ధి మొత్తం నాలుగు దశల్లో రూ.695 కోట్ల వ్యయంతో మాస్టర్ ప్లాన్ రూపొందించగా, అందులో తొలి దశకు సంబంధించిన రూ.111.25 కోట్ల పనుల పురోగతిపై సమీక్షించారు. తొలి దశ పనులు 2027 మార్చి 31లోపు పూర్తి చేయాలని, ఈ ఏడాది వర్షాకాలం రాకముందే రూఫ్ లెవల్ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను మంత్రి ఆదేశించారు వేములవాడ దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల సౌకర్యాల మెరుగుదల, మౌలిక సదుపాయాల విస్తరణపై విస్తృతంగా చర్చించారు. పనులు వేగవంతం చేసి, రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు ఆలయ అభివృద్ధి పనుల వివరాలు శృంగేరి పీఠాధిపతి సూచనల మేరకు ఆలయ అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఒకేసారి 500 మంది కూర్చునేలా నిత్య కళ్యాణ మండపం నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు వ ం వ ం మండపం నిర్మాణంలో రాఫ్ట్ పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని వివరించారు నిత్య అన్నదాన సత్రం నిర్మాణాన్ని అన్ని వసతులతో చేపట్టాలని ఆదేశించారు దాతల సహకారంతో అన్నదాన సత్రానికి రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా మొదటి విరాళంగా మంత్రి కొండా సురేఖ 25 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారు విప్ ఆది శ్రీనివాస్ కొండా సురేఖ కు కృతజ్ఞతలు తెలిపారు భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి చెరువు కట్టపై జరుగుతున్న ట్యాంక్ బండ్ పనుల పురోగతిపై మంత్రి కొండా సురేఖ వివరాలు తెలుసుకున్నారు చిన్నపిల్లలతో వచ్చే తల్లులకోసం ఫీడింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు భక్తుల కోసం తగిన టాయిలెట్లు నిర్మించాలని సూచించారు రాజన్న ఆలయంలో కోడెల సంరక్షణకు ప్రత్యేక వెటర్నరీ డాక్టర్‌ను నియమించడంతో పాటు భక్తుల కోసం పూర్తి స్థాయిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు దేవాలయంలో వాడిన పూలతో అగరబత్తీలు తయారు చేసి ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు శ్రీశైలం దేవస్థానం తరహాలో శివ స్తోత్రాలతో మ్యూజిక్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హరీష్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, దేవాదాయశాఖ సలహాదారు గోవింద హరి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ రమాదేవి దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.







# కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ (క్రెడ) ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్న

- ప్రముఖ వ్యాపారవేత్త ఎర్రం విజయ్ కుమార్ గుప్తా.

**నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి:**


కామారెడ్డి పట్టణంలోని అమృత గ్రాండ్ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కామారెడ్డి రియల్ ఎస్టేట్ అభివృద్ధిదారుల సంఘం (క్రెడ) అధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకులు శ్రీ ఎర్రం విజయ్ కుమార్ గుప్తా గారు పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 7.00 గంటలకు జరిగిన ఈ ఓటింగ్ ప్రక్రియలో ఆయన స్వయంగా విచ్చేసి, బ్యాలెట్ పెట్టెలో తన ఓటును వేశారు. అనంతరం వేలికి ఉన్న సిరా చుక్కను చూపిస్తూ, సంస్థ పట్ల తనకున్న బాధ్యతను చాటుకున్నారు.

**ముఖ్య విశేషాలు:**

- వేదిక: అమృత గ్రాండ్, కామారెడ్డి.
- పాల్గొన్నవారు: కామారెడ్డి రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ప్రముఖులు మరియు సభ్యులు.

**- సందేశం:**

సంఘం బలోపేతానికి, సమర్థవంతమైన నాయకత్వం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం అభినందనీయమని విజయ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధిలో రియల్ ఎస్టేట్ రంగం కీలక పాత్ర పోషిస్తోందని, నూతనంగా ఎన్నికయ్యే కార్యవర్గం సభ్యులందరి సంక్షేమానికి కట్టుబడి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. విజయ్ కుమార్ గుప్తా ఓటు వేయడంతో ఈ ఎన్నికల వేడి మరింత పెరిగింది.




# ఐఓసీ రాజీవ్ రహదారి పక్కనే అక్రమ ఇసుక డంపులు..!!

- ఫ్రీ ఇసుక స్కీమ్‌కు గండికొడుతున్న ముఠాలు.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**ఫిబ్రవరి 24:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు స్థానిక అవసరాల కోసం ఉచితంగా ఇసుక అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఫ్రీ ఇసుక పథకం కొందరి అక్రమార్కులకు వరంగా మారినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సదుద్దేశాన్ని అడ్డంగా వాడుకుంటూ కొంతమంది ముఠాలు భారీ స్థాయిలో ఇసుక అక్రమ రవాణా, నిల్వలకు పాల్పడుతున్నట్లు సమాచారం.

**ఫ్రీ ఇసుక పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న ముఠాలు**

ప్రజల కోసం ఉద్దేశించిన ఉచిత ఇసుక సదుపాయాన్ని కొందరు వ్యాపారంగా మార్చుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పెద్దఎత్తున ఇసుక సేకరించి రహస్య ప్రదేశాల్లో నిల్వ చేసి, తర్వాత అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయ నష్టం కలుగుతుండగా, నిజంగా అవసరమైన ప్రజలకు ఇసుక అందడం కష్టమవుతోంది.

**రాజీవ్ రహదారి సమీపంలోనే బహిరంగ నిల్వలు**

కుందనపల్లి ఐఓసీ పరిధిలోని రాజీవ్ రహదారి పక్కనే ముళ్లపొదల్లో భారీగా ఇసుక డంపులు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ప్రధాన రహదారి సమీపంలోనే ఇలా బహిరంగంగా నిల్వలు జరుగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





**ప్రజల ఆగ్రహం తక్షణ చర్యలు తీసుకోవాలన్న డిమాండ్**

“ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాన్ని కొందరు స్వార్థపరులు దుర్వినియోగం చేస్తున్నారు. సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వెంటనే అక్రమ డంపులను స్వాధీనం చేసుకుని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి” అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఖాళీ కుర్చీకే వినతిపత్రాన్ని అందించిన మాజీ కార్పొరేటర్ శ్రావణ్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ శ్రవణ్ అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయని అన్నారు. తార్నాకలోని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన శ్రవణ్, అనంతరం మల్కాజిరి జోనల్ కార్యాలయంలో కూడా వినతిపత్రం సమర్పిస్తూ తన నిరసన వ్యక్తం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన శ్రవణ్ కు కమిషనర్ ఖాళీ కుర్చీ మాత్రమే కని పించడంతో, నిరసనగా ఆ ఖాళీ కుర్చీకే విన తిపత్రాన్ని సమర్పించారు. ఈ ఘటన అక్కడ ఉన్నవారిలో చర్చనీయాంశమైంది.

శానిటేషన్ అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, ఇతర అధికారులు వచ్చి ఆయనతో మాట్లాడి వినతిపత్రాన్ని స్వీకరించారు. ఈసందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ.. మల్కాజిగిరి పరిధిలో శానిటేషన్ వ్యవస్థ పూర్తిగా అటకెక్కిందని ఆరోపించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్ ల్లోకి వచ్చి సమస్యలను స్వయంగా




పరిశీలించాలని కోరారు. దోమల మందు పిచికారీ పూర్తిగా నిలిచిపోయిందన్నారు. స్ట్రీట్ లైట్ల నిర్వహణ పట్టించు కునే వారు లేరని, చెరువుల్లో గుర్రపుడెక్క వి స్తరిస్తోందని, తొలగింపు చర్యలు లేవని, టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రజలను వేధిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. సమస్యలపై అధికారులు వెంటనే స్పందించకపోతే త్వరలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని శ్రవణ్ హెచ్చరించారు.

# ఆర్ టి సీ ఉద్యోగుల నిరసనలి

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

ఆర్ టి సి ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం అవ్వకుండా కుషాయిగూడ డిపో నాయకులను ముందస్తు అరెస్టు చేసిన కుషాయిగూడ పోలీసులు.....

అరెస్టైన వారిలో

1. సాజిద్ మహమ్మద్
2. మచ్చ బాబు
3. ఈ. నరేందర్ కుమార్

సాజిద్ మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన ఆర్టీసీకి సంబంధించిన అంశాలను అమలు చేయాలని

శాంతి యుతంగా తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పోలీసు అధికారులు అనుమతి ఇచ్చి ముందస్తు అరెస్టు చేయడం చాలా విచారించ దగిన విషయం ......

భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కుల లోబడి నిరసనలు తెలపడం నేరమా....?

ప్రజా సంఘాల నాయకులు ,మేధావులు, విద్యా వంతులు అందరూ గొంతు విప్పక తప్పదు.....

ఆర్టీసీ ఉద్యోగులందరూ ఐక్యతతో ఉంటూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఉద్యమాలు చేయాటానికి సిద్ధంగా ఉండాలని కోరారు...




# రెండు నెలల బాలుడి నోట్లో గుడ్డలు కుక్కి

## - కట్టెల పోయిలో వేసి కాల్చి.......

**- దుండిగల్ పి.యస్ పరిధి బౌరంపేట్ లో కసాయి తల్లి కర్కాశత్వం...**

**- ఏడువకుండా నోట్లో గుడ్డలు కుక్కి,కళ్ళు కట్టేసిన కసాయి తల్లి.**


**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బౌరంపేటలో దారుణం జరిగింది. రెండు నెలల పసికందును కన్న తల్లి ఇవాళ కట్టెల పొయ్యిలో వేసి దారుణంగా హతమా ర్చింది. మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నౌట్గాంకు చెందిన మమత - రాజేందర్ ప్రేమ వివాహం చేసుకొని కొన్ని నెల క్రితం హైదరాబాద్కు వలసొచ్చారు. బౌరంపేటలోని సనరెల్లి అపార్ట్మెంట్లో డైలీ లేబర్స్ గా పని చేస్తున్నారు. వారికి సూర్య అనే రెండు నెలల బాబు ఉన్నాడు. ఇవాళ మధ్యాహ్నం తల్లి తన కొడుకు నోట్లో గుడ్డలు కుక్కి కట్టెల పొయ్యిలో వేసి సజీవ దహనం చేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. కన్న తల్లే.. బిడ్డపై కర్కశత్వంగా ప్రదర్శించి దారుణంగా హత్య చేయడం సానికంగా కలకలం రేపుతోంది. బిడ్డను చంపిన తల్లిని కఠినంగా శిక్షించాలని స్థానికులు సైతం డిమాండ్ చేస్తున్నారు. మానసిక ఒత్తిడితో ఈ పని చేసిందా?.. లేక భార్యా భర్తల మధ్య గొడవతోనా? అనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. కాగా నిన్న రాత్రి నుంచి చిన్నారి ఏడుస్తూ ఉండడంతో తల్లి.. బిడ్డ నోట్లో గుడ్డలు కుక్కి, కాళ్లు కట్టేసి కట్టెల పొయ్యిలో వేసిందని స్థానికులు చర్చించుకుం టున్నారు.మంగళవారం మధ్యాహ్నం పన్నెండు గంటల సమయంలో 100 డయల్ ద్వారా సమాచారం అందుకొన్న దుండిగల్ పోలీసులు.బౌరంపేట్ ఔటర్



రింగ్ రోడ్డు సమీపంలో స్పీడ్ సానరెల్లి భవన నిర్మాణంలో దుర్ఘటన జరిగింది సంఘటన స్థలం ను ఏ.సి.పి శంకర్ రెడ్డి పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.ఘటన స్థలాన్ని చేరుకున్న దుండిగల్ పోలీసులు బాలుడి మృతదేహం తరలించారు. ప్రాథమిక దర్యాప్తు లో మద్య ప్రదేశ్ కు



చెందిన నౌగ్రామ్ అనే గ్రామానికి చెందిన మమత,రాజేందర్ సానరెళ్ళి అపార్ట్మెంట్ లో వాచ్ మెన్ గా మరియు కూలీలుగా పనిచేస్తున్నారని ఎందుకు బాలుడిని చంపవలసి వచ్చిందో దర్యాప్తు చేస్తున్న దుండిగల్ పోలీసులు.

# కుమ్మెర ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**- బీ.సీ.విద్యార్థిసంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**ఫిబ్రవరి 24**



మునగాల:నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర మల్లికార్జునస్వామి దర్శనంలో భాగంగా జరిగిన అమానుషమైన సంఘటన జరిగిం దని బీసీ విద్యార్థిసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్, అన్నారు,ఈఘటనలో చిన్న పాప చనిపోవడం బాధాకరమని ఆ కుటుంబాన్ని గుడిలోనికి రానికపోవడం బాధాకరమని సమాజంలో అన్ని వర్గాలవారు కలిసిమెలిసి ఉండాలీ కానీ ఇలాంటి అంటరానితనాన్ని ప్రదర్శించ కూడదనిఅన్నారు, ఈఘటనలో బాధ్యులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకో వాలని,భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ఆ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామనిఅన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది

**- కొలన్ హన్మంత్ రెడ్డి**

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ 60 గజాల కాలనీలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉండడంతో గత నెల కాలనీ వాసులు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిసంప్రదించారు.ఈ విషయంపై హన్మంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి సంబం ధిత అధికారులు ఏ.ఈ మరియు డి.ఈ గార్లతో మాట్లాడి కాలనీ ఫేజ్1లో రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ , ఫేజ్2లో ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయిం చారు.ఈ సందర్భంగా బౌరంపేట్ కాలనీ వాసులు ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిమర్యాద పూర్వకంగా కలిసి షాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం హన్మం తన్న మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది. ప్రజల అవసరాలు మా ప్రాధాన్యం. ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తాం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కె. యాదయ్య, నారాయణ, ఎన్. రమణ, శ్రీనివాస్, రాఘవేంద్ర, కె. మల్లేష్, డి. నాగేశ్వర్ రావు, ఉపేందర్ రెడ్డి, కిషోర్, కృష్ణ, ప్రసాద్ నాయక్, సాంబశివ రావు,



ఎం. శ్రీను, ఎండీ. రషీద్, కె. జీవన్ రెడ్డి, డి. లక్ష్మణ్, దుర్గ ప్రసాద్, రేణుక, సిసిందెర్ రెడ్డి, నాగశేషు, దుర్గరావు, తిరుపతి రెడ్డి, కృష్ణ, హనుమాన్, సత్యనారాయణ, మహేష్, డిలేశ్వర్ రావు, రమణ నాయక్, ఎం. ప్రమిల, భారతి, రాణి, భాగ్యలక్ష్మి, ఎస్టరమ్మ, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హెట్రో కంపెనీలో రోడ్డు భద్రతపై జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ ల అవగాహన కార్యక్రమం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ూతీతీఱజవ ూశ్రీఱజవ క్యాంపెయిన్ 2026 లో భాగంగా, జీడిమెట్ల హెట్రో కంపెనీలో జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ ల రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నిర్వహించబడింది. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి నర్సింహా రావు ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 100 మంది ఉద్యోగులకు రోడ్డు భద్రత యొక్క ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించబడింది. పాదచారుల భద్రత, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం, అధిక వేగం మరియు రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, అలాగే ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల కలిగే తీవ్రమైన పరిణామాలపై వివరించబడింది.




# గంజాయి రహిత సమాజా నిర్మానానికి కృషి చేద్దాం

**- సీఐ విజయ్ కుమార్.-షాద్ నగర్ కిలో గంజాయి పట్టివేత..**

**-వివరాలు వెల్లడించిన షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్..**

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

షాద్ నగర్ పట్టణంలో కిలో గంజాయి పట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది..వివరాల్లోకి వెళితే సీఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బిహార్ ప్రాంతానికి చెందిన రాజన్ చౌదరి(30), ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన శివమ్ యాదవ్(24) లు ఇద్దరు కలిసి గత కొంత కాలంగా ఫరూక్ నగర్ ప్రాంతంలో ఉంటూ లేబర్ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, అయితే వీరికి ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సంతు అనే అతనితో పరిచయం ఏర్పడి గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తీసుకువచ్చి ప్యాకెట్ ల రూపంలో తయారు చేసి అమ్ముతున్నారని,ఈ 24 న తన సిబ్బంది షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద వాహనాల తనికి నిర్వహిస్తుండగా రాజన్ చౌదరి, శివమ్ యాదవ్ లు ఇద్దరు ఒక బ్యాగ్ పట్టుకొని అనుమానాస్పదంగా తిరుగుతున్నారని దీంతో అనుమానం వచ్చిన పోలీసులు బ్యాగ్ ను చెక్ చేయగా అందులో గంజాయి పట్టుబడిందని దీంతో ఇద్దరి నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కిలో గంజాయి నీ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు..మరో నిందితుడు ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన సంతు పరారీలో ఉన్నాడని తెలిపారు...నిందితులను రిమాండ్ కు తరలిస్తామని పేర్కొన్నారు..ఈ మీడియా సమావేశంలో ఎస్సై శ్రీకాంత్ తదితరులున్నారు ..




# ‘పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

నేడు బిజెపి రాష్ట్ర మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన ‘పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ - 2026‘ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో పాల్గొనడం జరిగింది.భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాలైన ఏకాత్మ మానవవాదం మరియు అంత్యోదయ లక్ష్యాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు, కార్యకర్తలలో నూతన ఉత్తేజాన్ని నింపేందుకు ఈ కార్యక్రమం ఒక గొప్ప వేదికగా నిలిచింది. పార్టీని బూత్ స్థాయి నుండి మరింత బలోపేతం చేసే దిశగా జాతీయ మరియు రాష్ట్ర స్థాయి నేతలు అందించిన దిశానిర్దేశం ఎంతో స్ఫూర్తిదాయకం.దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తామని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి గారు వారితోపాటు బిజెపి నాయకులు గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి గారు రావుల పృథ్వి,చక్రధర్ , భాస్కర్ ,నరేష్ గౌడ్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు



# ఎర్రగుంటపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో గోలి బుచ్చిరెడ్డి-డాక్టర్ శోభారాణి లు సహకారంతో వారి తల్లిదండ్రులైన గోలి నరసింహారెడ్డి కిష్టమ్మ ల జ్ఞాపకార్థంగా గ్రామంలో శంకర నేత్రాలయం వారి సహకారంతో గ్రామంలో ఈ నెల 19వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ ఇప్పటివరకు 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 140 మందికి కంటి ఆపరేషన్ చేసినట్లు బుచ్చిరెడ్డి వారి సోదరులు గోలి జనార్దన్ రెడ్డి గోలి రామిరెడ్డి తెలియజేశారు.



# కార్పొరేట్ విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వెంటనే హాల్ టికెట్ జారీ చేయాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్ల వెంకటేష్ గౌడ్**



**ఎల్బీనగర్ నీలగిరి వార్త:**

రాష్ట్రము లో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కార్పొరేట్ విద్యా సంస్థలు వెంటనే హాల్ టికెట్స్ జారీ చేయాలనీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం. వెంకటేశం గౌడ్ విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ఫీజులు చెల్లించలేదనే సాకుతో హాల్ టికెట్స్ ఇవ్వకుండా విద్యార్థులను వారి తల్లీ తండ్రులను మానసిక క్షోభ కి గురి చేస్తున్నారని ఇలా చేయడం దారుణమని మామూలుగానే పరీక్షలు దగ్గర పడుతున్నాయంటే విద్యార్థులలో ఒకరకమైన మానసికంగా ఆందోళన లు ఉంటాయని దానికి తోడు హాల్ టికెట్స్ ఆపి భయందోలానాలకి గురి చేయడం దారుణం అన్నారు ఇట్టి విషయాలపై విద్యా శాఖ అధికారులు తక్షణమే స్పందించక పోవడానికి కారణం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి లేకపోవడం దారుణమని వెంటనే ముఖ్యమంత్రి గారు స్పందించి కార్పొరేట్ విద్యా సంస్థల ఆగదాలకి అడ్డుకట్ట వేయాలని లేదంటే మా జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సంస్థల ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపినాధన్ కట్టేకోలా, పందుల రాజు , శ్రీను,సుధాకర్ శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు..

# ఉపాధి హామీ ద్వారా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.6.12 కోట్లు

**- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, పిభ్రవరి 24 నీలగిరి వార్త :**

తాండూర్ నియోజకవర్గ పరిధిలో గల పలు గ్రామాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.6.12 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. నూతనంగా మంజూరైన ఈ పనులను నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటిస్తూ తక్షణమే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామాల్లో రహదారి సదుపాయాలు మెరుగు పడటంతో ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా 20252026 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే దాదాపు రూ.14.20 కోట్ల వ్యయంతో మంజూరైన నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, మహిళా సమాఖ్య భవనాలు, ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనులు త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వెల్లడించారు. అదే విధంగా 20252026 ఆర్థిక సంవత్సరానికి గాను ఇప్పటివరకు దాదాపు రూ.20.3 కోట్లు మంజూరైనట్లు, మరో రూ.1.50 కోట్లు త్వరలోనే విడుదల కానున్నట్లు తెలిపారు. తాండూర్ నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆశీస్సులతో పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# వీలైనంత త్వరలో సమస్యలకు పరిష్కారం తెలుపుతనంటున్న జోనల్ కమిషనర్

**మల్కాజిగిరి నీలగిరి వార్త**




యాప్రాల్ నాగి రెడ్డి చెరువు మరియు కార్గిల్ గేట్ హనుమాన్ ఆలయం నుండి బాలాజీ నగర్ వరకు ఉన్న 100 అడుగుల రోడ్డు విస్తీర్ణానికి సంబంధించిన సమస్యలకు సంబంధించి జేఏసీ యాప్రాల్ కాంగ్రెస్ నాయకులు నిన్న జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు సమర్పించారు. జోనల్ కమిషనర్ ఆ ప్రదేశాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఇరుకైన రోడ్డు కారణంగా భారీ ట్రాఫిక్ రద్దీని గమనించారు. కొన్ని కారణాల వల్ల రోడ్డు అభివృద్ధి పనులు ఆగిపోయాయి. పని స్థితిని తనిఖీ చేసి, వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ను అభ్యర్థించాము.

# ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే

**- హైకోర్టు ఆదేశం**

**- హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు**

**తాండూరు, పిభ్రవరి 24 నీలగిరి వార్త :**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు పోరాడిన ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వాల్సిం దేనని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఫ్రీడమ్ ఫైటర్ శాఖకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ హామీల వర్షం గుప్పించింది.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అయితే హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చకపోవడంతో తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలంటూ ఉద్యమ నాయకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న అనంతరం అభయహస్తం స్కీం కింద దరఖాస్తు చేసుకున్న ఉద్యమకారులకు 8 వారాల్లో ఇండ్ల స్థలాలు, పెన్షన్లు ఇవ్వాలంటూ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, ఫ్రీడమ్ ఫైటర్ శాఖకు హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో తాండూర్ కి చెందిన ఉద్యమకారులు బంటారం భద్రేశ్వర్, చెన్న కేశవులు, జిలాని, సంజయ్ తదితర ఉద్యమకారులు హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్‌పై బురదజల్లడం మాని.... అభివృద్ధికి సహకరించాలి

**- కాంగ్రెస్ పై ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఆరోపణలు**

**- మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి**

**తాండూరు, పిభ్రవరి 24 నీలగిరి వార్త :**

కాంగ్రెస్‌పై బురదజల్లడం మాని.... అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేసిన వాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని దూషిస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఆదరణ, ఎన్నికల్లో విజయాలను చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 52వేల ఓట్లుపోల్ కాగా కాంగ్రెస్‌కు 21వేల ఓట్లు వచ్చాయని, బీఆర్ఎస్‌కు 18వేలు రాగా బీజేపీకి డిపాజిట్ గల్లంతు అయ్యిందని అన్నారు.తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరిగికి వెళ్లిపోతారని అనడం కాదు తాండూరు ప్రజల గుండెలో ఉండిపోయారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు దౌర్జన్యాలు చేస్తుంటే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభివృద్ధి వైపు దృష్టి పెట్టారని అన్నారు. గతంలో గొడవలు, కేసులతో బెజరైన ప్రజలు మనోహర్ రెడ్డి హయాంలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు అబ్దుల్ రవూఫ్, ప్రభాకర్ గౌడ్, జుబేర్ లాల, సర్దార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నీరజ బాల్ రెడ్డి

# పదవ తరగతి పరీక్షలు సజీవుని జరిగేటట్టు చర్యలు తీసుకోవాలి

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లా లో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్లకు తావి వ్వకుండ సజావుగా నిర్వహించేం దుకు చీఫ్ సుపరింటేన్డేంట్ పూర్తి బాద్యత వహించాలనిమంగళవారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు విద్యా శాఖ అధ్వర్యంలో చీఫ్ సుపరింటేన్డేంట్ మండల విద్యాదికారులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లా లో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పదోవ తరగతి పరీక్షలు మార్చి14. 03.2026 నుండి ప్రారంభం అవుతాయని,ఏప్రిల్ 16 వరకు పదోవ తరగతి పరీక్షలు జరుగుతాయని ,జిల్లా లో 69 పరీక్ష సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగిందని, ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, విద్యార్థులందరూ వారి వారి హల్ టికెట్లు సరిచూసు కోవాల్సిందని , అదేవిధంగా విద్యార్థుల ందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి, ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు. విద్యార్థులు మరియు పరీక్షలను నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు మరియు సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని సూచించారు.పరీక్ష కేంద్రంలో పరిసరాల్లో సెల్ ఫోన్ లు పూర్తిగా నిషేదించినట్లుగా తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు మొత్తం 13579 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలు లోకి అనుమతించరాదని, మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు.పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతి ంచరాదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు.పదవ తరగతి పరీక్షలను అధికారుల ందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశం లో డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి, ఏ.సి జి.ఇ, మండల విద్యాదికారులు , ప్రదానోపాద్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.**

**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వికారాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ సుదీర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, అడిషనల్ ఎస్ పి రాము నాయక్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు.ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 16400 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 28 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 13579 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని,144 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని సూచించామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించామన్నారు.
ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు.సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి శంకర్ నాయక్, డీఈఓ రేణుకా దేవి, డీపీఓ జయసుధ, ఆర్టిసి ఆర్.ఎం నమ్రత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి వై గీత

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత పార్టీ నాయకులు కుల దురహంకారంతో పసికూన హత్య, మహిళలు, దళితులు, బీసీలపై దాడి సిగ్గుచేటు**


**నీల గిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత పార్టీ నాయకుల వల్ల జరిగిన ఈ దారుణ ఘటన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చాకలి కుటుంబంపై అగ్రకుల దౌర్జన్యం ప్రదర్శించి, తల్లి పొత్తిలో ఉన్న పసికందును కాళ్లతో తన్ని, గొంతు నులిమి చంపడం అమానుషం. క్రూరత్వానికి, కుల దురహంకారానికి నిదర్శనంగా ఉన్న ఈ ఘటనను ప్రగతిశీల మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ప్రగతిశీల మహిళా సంఘం ఈ ఘటనను కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడిగా కాకుండా, మహిళల గౌరవంపై, దళిత, బీసీ సమాజంపై, మానవ హక్కులపై జరిగిన దాడిగా చూస్తోంది. ఏమాత్రం జవాబుదారీతనం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ, నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తోంది.దైవ దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం తమ దగ్గర డబ్బులు లేవని, బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా ఆధిపత్య కుల, వర్గ అహంకారంతో దళిత మహిళను అసభ్య పదజాలంతో దూషించడం, ఆమెను, ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఒక తల్లి కళ్లముందే పసికందును హత్య చేయడం మానవత్వానికే మచ్చ, అత్యంత క్రూరత్వం.ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా కూడా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత ఆందోళనకరం. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించుకుంటున్నారనే వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రతిపక్ష నేతలు తమ మౌనంతో ఇటువంటి నేరాల పట్ల, సామాజిక అణచివేత పట్ల ఆమోదాన్ని తెలియజేస్తున్నాయి. మహిళలపై, అణగారిన వర్గాలపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ప్రమాదకర సంకేతాలు ఇస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, కులనిర్మూలనకు పోరాడాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని ప్రగతిశీల మహిళా సంఘం కోరుతోంది.

డిమాండ్లు: 1. పసికందు హత్యకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.

2. ఈ ఘటనపై వేగంగా న్యాయ విచారణ జరగడానికి ప్రత్యేక/ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలి.

3. బాధిత కుటుంబానికి సముచిత న్యాయం చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందించాలి.



4. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.

5. కుల వివక్ష, మహిళలపై హింసను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

**- వై . గీత రాష్ట్ర కార్యదర్శి**
**ప్రగతిశీల మహిళా సంఘం**
**(పి ఓ డబ్ల్యు)**
**8639450138**

# మండల స్థాయిలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

**నీలగిరి వార్త/మిర్యాలగూడ/ ఫిబ్రవరి 24**

మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సిడిపిఓ మమతా ఆధ్వర్యంలో మండల స్థాయి బేటి బచావో బేటి పడావో కార్యక్రమం లో భాగంగా కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది మమత మేడం మాట్లాడుతూ మండల స్థాయిలోని అన్ని డిపార్ట్మెంట్ల వాళ్ళ సహకారంతో. బేటి బచావో–బేటి పడావో(దీదీదూ) కార్యక్రమంలో ఆడపిల్లల్ని కాపాడుకోవడం అందరి బాధ్యత, ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయి. ఆడపిల్లలు వద్దు అనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయగలరు అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదు అని తెలియజేశారు. ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ బాలలకి భద్రత కల్పించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది అన్ని డిపార్ట్మెంట్లో కలిసి పనిచేసినట్లైతే సమస్యలను తగ్గించగలుగుతాము అని తెలియజేశారు. ఎంపీడీవో శేషగిరి శర్మ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ కమిటీలు పర్యవేక్షణ చేస్తూ గ్రామాలలో ఆడపిల్లల చదువు గురించి ఆడపిల్లల భద్రత గురించి అక్రమ దత్తత గురించి డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ



చదువుకోవాలి అని, బాల్య వివాహాలు చేసుకోకూడదు అని అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరికీ ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మొయినుద్దీన్ మండల విద్యాధికారి ధర్మానాయక్ ,ఏపీఎం దిలీప్ నిజాముద్దీన్, కార్మిక అధికారి శేషారత్నం జిల్లా బాలల పరిరక్షణ విభాగం రమనీ , పోలీసు శాఖ నుండి పిసి ఉషా , అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు రాధిక, వాణి ,నిహారిక పాల్గొన్నారు.

# జీపీఓలకు మొబైల్ యాప్లు

**(నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి ప్రతినిధి)**

పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు కొత్త వ్యవస్థను తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ యాప్ తీసుకు వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా పౌరసేవల దరఖాస్తుల విచారణ కాగిత రహితం (పెపర్ లెస్)గా చేపట్టనుంది. ఆయా దరఖాస్తుల వివరాలపై రెవెన్యూ సిబ్బంది విచారణతోపాటు ఇచ్చే నివేదిక ప్రక్రియ మొత్తం ఇక ఆన్లైన్లో కొనసాగనున్నది. ఇందు కోసం గ్రామ పాలనాధికారులకు (జీపీఓ) కొత్తగా మొబైల్ యాప్లను ప్రభుత్వం అందు బాటులోకి తీసుకు వచ్చింది. గత కొంత కాలంగా యాదాద్రి భువనగిరి జిల్లా (5) గ్రామాల్లో జీపీఓల ద్వారా పైలట్ దరఖాస్తులపై మొబైల్ యాప్ పనితీరును రెవెన్యూ అధికారులు పరిశీలించారు. తద్వారా ఈ యాప్ ఆచరణలో సాంకేతికం గా తలెత్తుతున్న అంశాలను అధికారులు ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తూ అందుకనుణంగా మార్పులు, చేర్పులు చేశారు. ప్రస్తుతం పైలట్ దశలో ఉన్న మొబైల్ యాప్లో సాంకేతిక అడ్డంకులన్నీ అధిగమించి పూర్తీ స్థాయి అప్లికేషను నేటి నుండి (జీపీఓ) లకి అందుబాటులో వచ్చింది, దీనిపై (జీపీఓ) లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి ఆర్డీవో కృష్ణ రెడ్డి, జగన్ మోహన్ ప్రసాద్, పరిపాలనాధికారి (మీసేవ) కలెక్టరేట్, సాయి కుమార్, ఇ-జిల్లా మేనేజర్ మరియు అన్ని మండలాల తహసిల్దార్లు ,



రెవిన్యూ ఇన్స్పెక్టర్, జీపీఓలు పాల్గొన్నారు.

## పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలి

## - కలెక్టర్ హనుమంతరావు

**( నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి ప్రతినిధి )**

జిల్లాలోని పరిశ్రమలలో, అగ్ని ప్రమాదాలు, పేలుళ్ళు అవాంఛనీయ సంఘటన లు జరగకుండా కంపెనీల యాజమాన్యాలు తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ తో కలసి పరిశ్ర మలలో అగ్ని ప్రమాదాలు, పేలుళ్ల ను నివారించేందుకు తీసుకోవలిసిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ జిల్లాలోని కర్మాగారాలు మరియు పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు, పేలుళ్లను నివారించేందుకు తీసుకోవాల్సిన నివారణ చర్యలపై సమీక్షించారు జిల్లాలోని రసాయన, బల్క్ డ్రగ్స్ మరియు ప్రమాదకర (ఝఓఝతీంశీబం) కర్మా గారాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిం చకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్మికుల ప్రాణాల రక్షణే ప్రధాన లక్ష్యంగా, పరిశ్రమలు కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి సంఘట నలు జరగకుండా చూడాలన్నారు , భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించా లన్నారు.అగ్ని ప్రమాదాలు మరియు పేలుళ్ల నివారణ చర్యలు, భద్రతా ప్రమాణాల కఠిన అమలు, కార్మికుల ప్రాణ భద్రత అంశాలపై సమగ్రంగా చర్చించి, వాటిని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్



మాట్లాడుతూ , జిల్లాలో ఏదైనా ప్రమాదం సంభవించిన సందర్భంలో స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని, విషపూరిత వాయువులు లేదా పొగ వల్ల చుట్టుపక్కల నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ప్రజలను సురక్షిత చర్యలు చేపట్టాలని సూచించారుఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ దేవి, డిఐసి రవీందర్, జిల్లా ఫైర్ అధికారి సందేశ్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, నల్గొండ, డ్రగ్ ఇన్స్పెక్టర్బాలకృష్ణ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**( నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి ప్రతినిధి)**

ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు. మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రధమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు.విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు.ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పి లక్ష్మినారాయణ,లతో కలిసి పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ వీసీ అనంతరం ఇంటర్మీడియట్,ఎస్.ఎస్.సి (రాజ) పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై .. జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్ని లైన్ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలన్నారు .ఈ సంవత్సరం జిల్లా లో ఇంటర్మీడియట్ లో మొత్తం 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రథమ, ద్వితీయ సంవత్స రాలకు గాను 12,813 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకానున్నా రన్నారు . పదవ తరగతి పరీక్షకు 50 పరీక్షా కేంద్రాలు, 8933 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తగిన ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వెలుతురు, గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని



సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సున్నితమైన కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు.రవాణా శాఖ ద్వారా గ్రామీణ మరియు దూర ప్రాంతాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సదుపాయాలు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరిశు భ్రత, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయాలని, అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్లు, ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల ందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో యువకుడు మృతి

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



రోడ్డు పక్కన దిమ్మెలపై కూర్చున్న వ్యక్తిని ఎరిటిగా కారు బలంగా ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందిన ఘటన గుమ్మడవల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామానికి చెందిన యువకుడు షేక్ చాంద్ పాషా తండ్రి వలీముహమ్మద్ (30) రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటలకే లేచి కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం గుమ్మడవల్లి గ్రామంలోని బస్టాండ్ కు ఎదురుగా ఉన్న దిమ్మెలపై కూర్చొని పళ్ళు తోముకుంటుండగా కొండమల్లేపల్లి నుండి నల్గొండకు వెళుతున్న ఎర్టిగా కారు డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యంతో దిమ్మెలపై కూర్చున్న షేక్ చాంద్ పాషాను బలంగా ఢీకొట్టడంతో ఎగిరి రోడ్డుపై పడ్డాడు. దీంతో ఆ యువకుడి తలకు, కడుపుకి, కాళ్లకు బలంగా గాయాలైయి రక్తస్రావం జరిగింది. చుట్టుపక్కల వాళ్ళు గమనించి 108 కి మరియు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన యువకుడి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. తలకు, కాళ్లకు కడుపులో బలంగా గాయాలై చికిత్స పొందుతూ షేక్ చాంద్ పాషా మృతి చెందాడు. మృతుడికి భార్య నాలుగేళ్ళ కుమార్తె ఉంది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

## అక్రమంగా బర్రెలను తరలిస్తున్న డీసీఎం పట్టివేత ఎస్ ఐ అజ్మీరా రమేష్

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

మంగళవారం ఉదయం కొండమల్లేపల్లి మీదుగా హైదరాబాద్ కి సుమారు 20 బర్రెలను ఒక డిసిఎంలో తరలిస్తుండగా తనిఖీలో పట్టుబడింది. డీసీఎం లో పరిశీలించగా వాటిని ఘోరంగా హింసిస్తూ తాళ్లతో కట్టివేసి నీళ్లు మరియు ఆహారం పెట్టకుండా ఒకదాని ఒకటి కుక్కి క్రూరంగా హైదరాబాద్ తరలిస్తుండగా పట్టుకొన్నారు. ఇద్దరు పై కేసు నమోదు చేయనైనది అని ఎస్ ఐ అజ్మీరా రమేష్ ప్రకటనలో తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



తేదీ 23.02.2024 రోజున సాయంత్రం నాలుగు గంటల సమయంలో దేవరకొండ లోని ముత్యాలమ్మ బజార్ కి చెందిన పులకర వెంకటయ్య తండ్రి మల్లయ్య అనే వ్యక్తి తన యొక్క బైక్ ాూ ఖీణ 3427 పైన కొండమల్లేపల్లికి పనిమీద వస్తుండగా మార్గమధ్యలో బాపూజీ నగర్ గ్రామ వద్ద చేరుకున్న సమయంలో రోడ్ మీద ఒక కుక్క అకస్మాత్తుగా రాగా దాని తప్పించిపోయి రోడ్డు పక్కన డివైడర్ ని ఢీకొట్టగా అతని తలకు, కాళ్లకు, చేతులకు భాగాలకు గాయాలు అయినాయి . వెంటనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాదు హాస్పిటల్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఉదయం నాలుగున్నర గంటలకు చనిపోయినాడు. ఈ విషయంపై తన భార్య అయిన పులకర వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండమల్లేపల్లి ఎస్ ఐ అజ్మీరా రమేష్ ప్రకటనలో తెలిపారు.

## దేవరకొండ ఖిల్లా పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా అలరించి వివిధ హోదాలలో పాఠశాల తరగతి గదులలో ఆద్యంతం అబ్బురపరిచారు. దేవరకొండ పట్టణంలోని ఖిల్లా బడిలో మంగళవారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలుగా ఉపాధ్యాయురాలుగా ఆధ్యాంతం అందంగా ముస్తాబై పాఠశాలలో విద్యార్థులకు బోధన చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గీతారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో ఫ్రీ స్కూల్ సైతం నిర్వహిస్తున్నామని తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు పంపించి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజా, మమత ,సద్గుణ ,పద్మ ,ఆయా కోటమ్మ,మిడ్ డే మీల్స్ నిర్వాహకురాలు ముశిని పార్వతమ్మ ,విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వెహికల్స్ ఇల్లీగల్ మోడిఫికేషన్లు చేస్తే కఠిన చర్యలు

- సీట్ బెల్ట్, హెల్మెట్ ధారణ తప్పనిసరి
- నిబంధనల ప్రకారం నంబర్ ప్లేట్లు ఉండాలి- సాహితి హైస్కూల్‌లో ట్రాఫిక్ ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారానే సురక్షిత ప్రయాణం సాధ్యమని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం నాడు చర్చ్ కాంపౌండ్ లో సాహితి హైస్కూల్‌లో అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కారులో ప్రయాణించేటప్పుడు డ్రైవర్‌తో పాటు ముందు, వెనుక సీట్లలో కూర్చునే వారు కూడా తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, లేనిపక్షంలో జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్టే శ్రీరామరక్ష అని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. ఆర్‌టీఏ నిబంధనల మేరకు అనుమతి పొందిన నంబర్ ప్లేట్లనే వాడాలని అన్నారు. వాహనాలకు ఇల్లీగల్ మోడిఫికేషన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై అన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లకు సన్మానం

- శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గీతా మందిర్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లను శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గీతా మందిర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ఆలయ కమిటీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఒకటో వార్డు కౌన్సిలర్ గుండాల పద్మ అంజయ్య, ముత్యాల చంద్రకళ, రవికుమార్, గాజుల సావిత్రి మురళి, నేనావత్ శ్రీ కన్య సేవ్య నాయక్, కేతావత్ అజయ్ చంద్ర, హనుమంతు సాయి చంద్ర గౌడ్, అంకులమ్మ యాదయ్య, గుద్దేటి మాధవి సత్యం, అంకురి సుమలత రాజేష్, పొట్ట మధు, పులిజాల భవాని జానీ, కేతావత్ రూప్లనాయక్, ట్రస్టు దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు బిక్కు మల్ల బాల నరసింహ, అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న, కోశాధికారి సముద్రాల నరహరి, సభ్యులు నీల పాండరయ్య, మోహనయ్య, దొడ్డి అశోక్ ,దొడ్డి సుధాకర్ ,వాస వెంకటేశ్వర్లు ,బిక్కుమాల్ల లక్ష్మీనారాయణ, సముద్రాల కృష్ణయ్య ,మోర భిష్మాచారి ,మీనాక్షి చంద్రమౌళి ,బెజవాడ నరేందర్, గోవిందు శైలజ ,గందేమురళీ, కర్నాటి పురుషోత్తం ,హనుమంతు వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# కోదాడలో ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు జాన్ గూటెన్ బర్గ్‌కు ఘన నివాళి

- ప్రపంచానికి అక్షర జ్ఞానాన్ని పంచేందుకు ప్రింటింగ్ ప్రెస్ యంత్రాన్ని కనిపెట్టిన జాన్ గూటెన్ బర్గ్ సేవలు చిరస్మరణీయమని
- కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 24**

మునగాల:కోదాడ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి కొనియాడారు. మంగళవారం ప్రింటర్స్ డే సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గూటెన్ బర్గ్ చిత్రపటానికి అసోసియేషన్ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజ అభివృద్ధిలో ముద్రణ రంగం కీలక పాత్ర పోషిస్తోందని, కార్మికులు మరియు యజమానులు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.ప్రింటింగ్ ప్రెస్ రంగంపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం సభ్యులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, కోశాధికారి చంద్రారెడ్డి, సంఘసభ్యులు సాయి సిరి రమేష్, వెంకటేశ్వరరావు సుంకు శ్రీను, దాసరి శ్రీను, జీవన్, శరత్, సురేష్, సైదులు, కన్నయ్య, చారి,రమేష్, శన్ను తదితరులు పాల్గొన్నారు.




# మానవ తప్పిదాలతోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు

- జీవితంలో క్రమశిక్షణగా ఉంటే ఉన్నత స్థానాలకు చేరుతారు.
- రోడ్డు పై క్రమశిక్షణగా ఉంటే సురక్షితంగా గమ్యానికి చేరుతారు.
- క్షేమంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చు.
- డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి.
- మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపవద్దు. - మైనర్ డ్రైవింగ్ తో.. మీకు ఎదుటి వారికి ప్రమాదం.
- రోడ్డుకు లెఫ్ట్ సైడ్ డ్రైవింగ్ ఆల్ వేస్ రైట్.- హెల్మెట్, సీట్ బెల్ట్ విడిగా పెట్టుకోవాలి.- ప్రజల రక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుంది.
- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

రోడ్డు ప్రమాదాలు నివారించడం, రోడ్డు ప్రమాదంలో ఏ ఒక్కరు మరణించకుండా సురక్షితంగా గమ్యం చేరడం, రోడ్డు భద్రతా నియమాలు తెలియజేయడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహాఉద్యమం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సూర్యా పేట పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు విద్యార్థులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై రోడ్డు భద్రత నివారణ చర్యల గురించి మాట్లాడారు. జీవితంలో క్రమశిక్షణ ఉంటే ఉన్నత స్థానాలకు చేరుతారు, రోడ్డు పై క్రమశిక్షణ ఉంటే సురక్షితంగా గమ్యానికి చేరుతారని అన్నారు. విద్యార్థులు బాధ్యతగా ఉండాలని, రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించడంలో, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో విద్యార్థులు ఆదర్శంగా, ప్రచారకర్తలుగా ఉండాలని అన్నారు. మానవ తప్పిదాల వల్ల అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఏ ఒక్కరూ రోడ్డు ప్రమాదంలో ప్రాణం కోల్పోకూడదు అనేది పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలతో సురక్షిత గమ్యం సాధ్యం అవుతుంది అన్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపవద్దు, మైనర్ డ్రైవింగ్ తో మీకు ఎదుటి వారికి ప్రమాదం సంభవిస్తుంది అన్నారు. రోడ్డుకు లెఫ్ట్ సైడ్ డ్రైవింగ్ ఆల్ వేస్ రైట్ అని తెలిపారు. మనం క్షేమంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలు సాధిస్తాం. రోడ్డు ప్రమాదాల్లో వికలాంగులు అయితే జీవితం వ్యర్థం అవుతుంది, లక్ష్యం ఆవిరౌతుంది. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో వాహనం నడిపే వారు వెనక కూర్చుని ఉన్నవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. కార్లు






పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల వాహనం నడిపేవారు ఇతరులు కూడా ప్రమాదంలో పడతారని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని సూచించారు. అతివేగంగా వాహనాల నడపడం ప్రమాదం అన్నారు. ప్రతి వాహనానికి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని వాహనదారుడు లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. గోల్డెన్ అవర్‌రోడ్డు ప్రమాదాల సమయంలో క్షతగాత్రులకు సహాయ సహకారులు అందించడం గోల్డెన్ అవర్ ను సద్వినియోగం చేయాలని, త్వరితగతిన ఆసుపత్రులకు చేర్చడం వల్ల క్షతగాత్రుల ప్రాణాలు కాపాడవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారికి బాధ్యతగా సహాయసహకారాలు అందించి ప్రాణాలు కాపీడితే రహదారి హీరోగా కీర్తించి నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుంది అన్నారు.

**సైబర్ మోసాలకు గురికావద్దు.**

సాంకేతికత అభివృద్ధి చెందిన కొద్దీ సైబర్ మోసగాళ్లు కొత్త తరహాలో ప్రజలను మోసగించి ఆర్థిక నష్టాలు కలిగిస్తున్నారు, అపరిచితులు ఏదైనా బహుమతులు ఉన్నాయని ఆశ చూపితే అత్యాశకు పోవద్దని, వ్యక్తిగత సమాచారం అపరిచితులకు ఇవ్వవద్దని సూచించారు. ఇంటర్నెట్ నందు నకిలీ వెబ్సైట్ దర్శనమిస్తున్నాయని వాటిల్లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకున్నట్లయితే అవి సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లి ఆర్థిక నష్టాలు కలుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్ సద్వినియోగం చేసుకోవడంలో సామాజిక మాధ్యమాలు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్ వాట్సప్ వంటివి వినియోగించేటప్పుడు నకిలీ వాటిని గుర్తించాలని వీటికి వచ్చే సందేశాలను అనుసరించి పెట్టుబడులు పెట్టవద్దని ఉద్యోగాలు ఇప్పిస్తామంటే డబ్బులు కట్టవద్దని కోరారు. కార్యక్రమం నందు ఎస్పీ వెంట స్థానిక ఇన్స్ పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ రామారావు, సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, కళాశాల ప్రిన్సిపల్ ముత్యాలరావు, కళాశాల సిబ్బంది శ్రీనివాస్, వెంకన్న, నాగరాజు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కు సన్మానాల వెల్లువ

- ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం.
- చైర్మన్ పన్నీర్లపల్లి శ్రీవాణి రవికుమార్

**(నీలగిరి వార్త యాదాద్రి భువనగిరి ప్రతినిధి)**

భువనగిరి మున్సిపల్ నూతన చైర్మన్ తంజెల్లపల్లి శ్రీవాణి రవికుమార్ లకు వివిధ కుల సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థలు అభిమానులు సన్మానాలు చేస్తూ తన అభిమానాన్ని చాటుకుంటున్నారు.
శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ లో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు ఆధ్వర్యంలో చైర్మన్ దంపతులకు గణ సన్మానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ సభ్యులు మంచాల ఋషికేష్ చీకటిమల్ల రాములు సోమన్న చంద్రశేఖర్ మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్ ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ పాల్గొన్నారు.
శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీదేవి ఉత్సవ కమిటీ, కిరాణం అండ్ జనరల్ మర్చంట్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ గార్లకు, వాడు కౌన్సిలర్ చిన్న స్వాతి మహేష్ గారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. చైర్మన్ శ్రీవాణి



రవికుమార్ మాట్లాడుతూ పట్టణాన్ని అందరి సహకారంతో సలహాలతో రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులను తెచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

# కుమ్మెర మల్లన్న జాతర ఘటనలో రజకులపై దాడి సిగ్గుచేటు

- ఘటనలో రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి - మునగాల రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన, చిన్నారి మృతికి సంతాప సంచికగా కొవ్వొత్తుల ప్రదర్శన, నివాళి

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:మునగాల,ఫిబ్రవరి 24**

మునగాల:దేవాలయ దర్శనానికి వెళ్లిన రజక కులానికి చెందిన కుటుంబం పై రెడ్డి కులానికి చెందిన అగ్రవర్ణాల దాడి చేసి రెండు నెలల పసిపాప మరణానికి కారణమైన సంఘటన ద్వారా మానవ సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని, మునగాల గ్రామానికి చెందిన రజక సంఘం కమిటీ సభ్యులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ ఆవేదనని వ్యక్తం చేశారు, సోమవారం రాత్రి మండల కేంద్రంలోని స్థానిక రజకుల కాలనీ నందు మునగాల రజక సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో రజక కుటుంబం పై జరిగిన అమానుష దాడి సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించి, చిన్నారి పాపకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు, ఈ సందర్భంగా కుమ్మెర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన పసిపాప చిత్రపటాలని ఒక చేత పట్టుకొని, మరొక చేతిలో కొవ్వొత్తులు వెలిగించి చిన్నారి పాప ఆత్మకు శాంతి కలగాలని, ఇంతటి ఘోరమైనసంఘటనకు కారణమైన నలుగురు రెడ్డి కులస్తులను తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాలని, స్థానిక ఎస్సై, సీఐ ని ఉద్యోగం నుండి పూర్తిస్థాయిలోడిస్మిస్ చేయాలని, బిడ్డను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న పాప కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో సిపిఐ



మండల నాయకులు సిహెచ్ సీతారాం,బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ , వేట శివాజీ,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వినోద్, తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వేటఅశోక్, జనసేన గ్రామ శాఖ నాయకులు పసుపులేటి సందీప్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు జి శివ, రజక సంఘం కమిటీసభ్యులుతంగేళ్లపాపారావు,వెంకన్న, సాంబశివరావు, నాగరాజుసందీప్, భరత్, అఖిల్, మంగయ్య, ఇస్తారి, బిఆర్‌ఎస్ పార్టీనాయకులు నాగబాబు,రాజేష్ ,గురుమూర్తివెంకయ్య, పలువురు రజక సంఘం మహిళలు పాల్గొన్నారు.

# ఫోటో వీడియో గ్రాఫర్స్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి

- దేవరకొండ సీఐ కి ఫిర్యాదు

**దేవరకొండ నీలగిరి వార్త**

ఫోటో వీడియో గ్రాఫర్స్ వృత్తి కోసం ఈనెల 22న తిరుమలగిరి మండలం కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో వీడియోలు ఫోటోలు తీస్తుండగా కొంతమంది వ్యక్తులు అకారణంగా వీడియో గ్రాఫర్స్ ఫోటోగ్రాఫర్స్ పై దారుణంగా కొట్టడంతో పాటు ఫోటో వీడియోలను ధ్వంసం చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలంటూ దేవరకొండ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు అందించారు. తమ అసోసియేషన్ సభ్యులపై అకారణంగా కొట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందించారు.



# ఉద్యమకారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- ఉద్యమ కారుడు 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనకు నడుం బిగించి ఉద్యమాలలో పాల్గొన్న ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యమకారుల సంఘం కన్వీనర్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు మంగళవారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు జైలు వెళ్లిన వారు కేసు అయ్యి కోర్టు చుట్టూ తిరిగిన ఉద్యమకారుల సమావేశం నకు మరుపల్ల రవి సభ అధ్యక్షత వహించి మాట్లాడినారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు తమ కుటుంబాన్ని మరచిపోయి ఆర్థికంగా శారీరకంగా మానసికంగా నష్టపోయి ఈనాడు ఎంతో మంది ఉద్యమకారులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కేసులు అయి జైలు జీవనం గడిపిన వారికి నెలకు 25 వేల రూపాయల పింఛన్ 250 గజాల నివాస స్థలం ఇస్తానని హామీ ఇచ్చినందున వెంటనే హామీని అమలుపరచాలని అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో ఎటువంటి కేసులు లేకుండా అనేక ఉద్యమంలో పాల్గొన్న వారిని పోలీస్ శాఖ తో గుర్తించి వారికి కూడా ప్రభుత్వం ఆదుకోవాలని కో రి నారు ప్రభుత్వం ఏర్పడిరెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకుంటే ఉద్యమకారులు అందరం సమిష్టి నిర్ణయంతో ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు ఇట్టి ఉద్యమాలకు నేటి ప్రభుత్వమే ప్రోత్సహించినట్టు అవుతుందన్నారు ఇట్టి సమావేశంలో ఉద్యమకారులు మాజీ కార్పొరేటర్ తాళ్ల ఉమాదేవి శంకేసి లింగమూర్తి కేతిరిరాజశేఖర్ కోదూరు నరేష్ మోక్ష అంకం దేవానంద్ బొద్దుల కుమార్ స్వామి కించ ఆనంద్ సోమ మధుకర్ టి కనకరాజు ఎం రాజ్ కుమార్ ఆవునూరి లక్ష్మి కొడిపాక రమాదేవి మునినిపల్లి జమున చిదురాల సుజాత సోమ ఉపేంద్ర కొండపాక లక్ష్మి లు తదితరులు ఉన్నారు.



# టీబీ రహిత తెలంగాణ కోసం కృషి చేయాలి.

## జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ సుబ్బారావు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో టీబీ రహిత తెలంగాణ కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్.వి.సుబ్బారావు సూచించారు. మండలం లోని బైరవునిపల్లి గ్రామంలో మంగళవారం టీబీ ముఖ్ భారత్ అభియాన్ కార్యక్రమం ను నిర్వహించారు. ప్రత్యేక వైద్య శిబిరం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో క్షయ వ్యాధి లేకుండా చేయాలని సూచించారు. అందుకు ప్రతీ ఒక్కరూ టీబీ పై విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. క్షయ వ్యాధి పై, ప్రతీ ఒక్కరిక అవగాహన కలిగి రంధ్రాలని సూచించారు. లోగులకు ఉచితంగా ముందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపాడు. క్రమం తప్పకుండా వాడితే వ్యాధి నివారించవచ్చునని అన్నారు. జిల్లాలో పూర్తిగా క్షయ నివారణ కేంద్రంగా గుర్తింపు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండపనేని లక్ష్మణ్ రావు, మండల వైద్యాధికారి డాక్టర్,శ్రావణ్ కుమార్, డాక్టర్. సన. ఉప సర్పంచ్ అలేటి మహేష్, పంచాయతీ కార్యదర్శి రవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నరసింహులగూడెం"గ్రామాభివృద్ధే మాధ్యేయం...: సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య






**- అతితక్కువ కాలంలోనే గ్రామ అభివృద్ధికి వేగంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్న సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**ఫిబ్రవరి 24**

మునగాల: మండలపరిధిలోని నర్సింహుల గూడెం గ్రామంలో సర్పంచ్ కుంచం ఇందిరా,నరసయ్య,లు మాట్లాడుతూ, మనగ్రామ అభివృద్ధి మీతోనే సాధ్యం అని నాకుఅవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో డ్రైనేజ్ వ్యవస్థ, త్రాగు నీటి సమస్య , అట్లాగే ముస్లిం సోదర సోదరీమణుల అంత్యక్రియలకు కబ్రస్థాన్ (శ్మశానవాటిక) లో కంప చెట్లు తొలగించక పోవడం,వ్యవసాయ చేలకు వెళ్లే డొంకలు, విద్యుత్ సమస్యలు, పేరుకుపోయాయి. అతితక్కువ కాలంలోనే,సర్పంచ్ కుంచం ఇందిర, నరసయ్య,లు గ్రామఅభివృద్ధి ధ్యేయంగా పనులు చేసిచూపిస్తున్నారు. దీనికి నిదర్శనంగా ముత్యాలమ్మ తల్లి డొంక, అవసరం అయిన చోట విద్యుత్ వైరు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫరాలు, కొత్తవిఏపిస్తున్నారు.ప్రజలకునీటి కొరత రాకుండా నూతనంగా బోరు వేయించడం జరిగింది.గతంలో గ్రామపంచాయతీవాటర్ ప్లాంట్ దగ్గర 20లీటర్ల వాటర్ 5/రూపా యలు ఉండేది.ఇప్పుడు 2/రూపాయలకు తగ్గించడం జరిగింది.నాగార్జున నగర్ లో ముస్లింల మతగురువులు ఉండడానికి ఒక గది,ఇలా చెప్పుకుండా పోతే చాలాఉన్నవి. అభివృద్ధిలోభాగంగా ఈరోజు ముస్లింల యొక్క కబరస్తాన్ (శ్మశానవాటిక)లో ఉన్నటువంటి కంపచేట్లను తొలగించడం జరిగింది.మరియు కబ్రస్థాన్ చుట్టూ ప్రహరీగోడ నిర్మిస్తానని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ సీతారాములు, మాజీ యంపిటిసి విజయలక్ష్మి,మాజీ సర్పంచ్ కొండారెడ్డి, వార్డుసభ్యులు, సింగిల్విండో డైరెక్టరు వెంకట్ రెడ్డి, ముస్లింమత పెద్దలు, ప్రజలు,యువకులు పాల్గోన్నారు.

# బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

**- మొదటి రోజు తోమాల సేవా, ఆరంభ స్నపనం( అభిషేకం), సామూహిక విష్ణు సహస్ర నామ స్తోత్రం సామూహిక పారాయణం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో మంగళవారం ఉదయం 6-00 గంటలకు సుప్రభాతం 6-30 గంటలకు తోమాల సేవ 9-00 గంటలకు బ్రహ్మోత్సవ ఆరంభ స్నపనం (అభిషేకం)సాయంత్రం 4-00 గంటల నుండి 6-00 గంటల వరకు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రం సామూహిక పారాయణం గోవిందాద్రీ గో శాల బృందంచే శ్రీ సుధాకర్ ఆధ్వర్యం లో జరిగినది 6-00 గంటల నుండి అంకురార్పణ జరిగింది ఈ ఉత్సవాలు శ్రీ వారి ఉత్సవ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో భక్తులు, దేవాలయం లో వివిధ సేవా సమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారని ఆలయ ఈఓ ఏలపాటి రత్నాకర్ రెడ్డి చైర్మన్ పరాశరం శ్రీనివాసా చార్యులు తెలియ చేశారు.



# అభయాంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం

**- అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి......**

**- మున్సిపల్ చైర్మన్, వెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి,లకు ఘన సన్మానం....**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 24**

మునగాల:కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్ర హ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 186వ మంగళవారం పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలో కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, కౌన్సిలర్లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం భక్తులకు అన్నప్రసాద కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామివారి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులకు సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆలయకమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య కమిటీ సభ్యులతో కలిసి మున్సిపల్ చైర్మన్గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ పద్మావతి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు సుబ్బారావు, తూణం కృష్ణ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ జూకూరి సంజీవ్ కుమార్,జూకూరి విజయ ,అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, బ్యాటరీ చారి, వీరేపల్లి రామారావు ,చందా నిర్మల, వివిఎన్ఎస్ కుమార్,అనిత,పవిత్ర, పెద్ది.శేషు వి.కృష్ణమూర్తి, పోతుగంటి శ్రీనివాసరావు, ప్రసాద్,ఆకుల పుల్లారావు, బి ఎల్ ఎన్ రెడ్డి, మోహన్రావు, విజయరెడ్డి,వెంకటేశ్వర్లు శిరీష ,సైదులు,సత్యనారాయణ, ఉప్పలవంచు వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు,



వెంకటకృష్ణ, విశాల్, మిశ్రా జి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 దీచీూ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో(హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు.1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు.2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీపీ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీపీ హెచ్చరించారు.




# కులం పేరుతో దాడికి పాల్పడి చిన్నారి మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- శాలివాహన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆవునూరి**

**- రవి, కందికొండ మోహన్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నాగర్ కర్నూల్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన కుమ్మెర మల్లన్న జాతరలో కులం పేరుతో ఓ కుటుంబాన్ని దూషించి , చిన్నారిని కాళ్ళతో తన్ని చిన్నారి మృతికి కారణమైన బాధ్యులను కఠినంగా శిక్షించాలని శంభునిపేట, రంగశాయి పేట శాలివాహన సంఘం బాధ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం రంగశాయి పేట శాలివాహన సంఘం భవనంలో చిన్నారి మృతికి సంతాపంగా కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్బంగా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆవునూరి రవి, కందికొండ మోహన్ మాట్లాడుతూ కులం పేరుతో కుటుంబాన్ని దూషంచి దాడి చేయడమే కాక 2 నెలల చిన్నారిని అక్కడున్న పెత్తందార్లు అమానావియంగా చంపడం దుర్మార్గమని అగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఘటన సమయంలో పోలీసులు అక్కడ వున్నప్పటికీ ఇలాంటి దారుణం చోటు చేసుకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని, చిన్నారి మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం ఉపాధ్యక్షుడు ఆవునూరి కుమారస్వామి, కోశాధికారులు కుమారస్వామి, భిక్షపతి, సంఘం సభ్యులు దేవేందర్,రాజేష్, సురేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## మెగా జాబ్ మేళాలో 50 మందికి ఉద్యోగాలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఉపాధి కల్పన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. మొత్తం 12 కంపెనీలు పాల్గొన్న ఈ నియామక కార్యక్రమంలో కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు సాధించినట్లు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుకరి జ్యోతి తెలిపారు. కళాశాలలో ప్లేస్మెంట్స్ ఆధ్వర్యంలో తరచుగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. గత దఫాల్లో నిర్వహించిన నియామక కార్యక్రమాల ద్వారా 100 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రతిష్టాత్మక సంస్థల్లో అవకాశాలు లభించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుందని, వారి కెరీర్‌కు ఇది మేలుకలిగించే అంశమని పేర్కొన్నారు. కళాశాల ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ, ప్లేస్మెంట్ సెల్ సమన్వయంతో పాల్గొన్న 12 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహాయక రిజిస్ట్రార్ శ్రీలత, వివిధ విభాగాల అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## వృక్షశాస్త్ర అధిపతిగా ఆశీర్వాదం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వృక్షశాస్త్ర విభాగాధిపతిగా డా. ఆశీర్వాదంను నియమిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు.డా. ఆశీర్వాదం వెంటనే బాధ్యతలు స్వీకరించారు.వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ ,విభాగ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూవిభాగ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.




## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నేలకొండపల్లి మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో మొత్తం 225 మంది, సింగారెడ్డిపాలెం గురకుల పాఠశాల కేంద్రంలో 330 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈ కేంద్రాలలో సీసీ కెమేరాల నిఘా లో పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థుల నెంబర్ల ను కేటాయించారు. ఏర్పాట్లు ను స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. విద్యార్థులకు అవసరమైన తాగునీరు. మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలు లో ఉందని పేర్కొన్నారు. మౌళిక వసతులు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు..



## మహిళా న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

### - ఎవేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా బోధన్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న జి. కళ్యాణి పై దుండగులు ఈనెల 22న దాడి చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి ప్రధాన ద్వారం ముందు నినాదాలతో నిరసన తెలిపారు. సందర్భంగా అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ మహిళా న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల్ గౌడ్, పిట్టల మనోహర్ పెంటరాజు కొడిమ్యాల పురుషోత్తం, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, స్రవంతి అపర్ణ, నాయిమా నాసారి న్యాయవాదులు పాల్గొన్నారు.



# వరంగల్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

### - ఉమ్మడి వరంగల్ జిల్లా FCI. CWC.AMC.గోదాం కార్మికుల సమ్మె నోటీసు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఖీజ× ఇతర గోదాములలో పనిచేస్తున్న సుమారు 2500 మంది అమాలి కార్మికులు 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. లారీలలో వచ్చే (580) బస్తాలు. ఒక బ్యాగు 50 కేజీ లు. బియ్యం బస్తాలను దిగుమతి చేస్తారు ాూజఖ అంటారు ఇట్టి రేట్లను కు గత డిసెంబర్ లో 2025 లో గడువు ముగిసినది మళ్లీ కూలి రేట్లు పెంచుకోవాలని జనవరిలో 2026 ఉమ్మడి వరంగల్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్కు డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగినది కానీ వారు రోజు గడిచిన కానీ మిల్లర్ ఒప్పందం కు రాలేదు. ఈరోజు తిరిగి చర్చలు విఫలం కావడంతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షుడు కామ్రేడ్ అరెల్లి కృష్ణ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ాూజఖ రేట్లు పెంచాలని 48 రోజులుగా కార్మికులను పట్టించుకోవడంలేదని ఉమ్మడి వరంగల్ జిల్లా యజమాన్యా చర్చ లకు రావడంలేదని వారు వస్తే ఒప్పందం చేస్తామని వారు అంటున్నారు మహబూబాబాద్ ఇస్తున్న కూలి ఇక్కడ ఇవ్వడం లేదు.అలాగే ప్రభుత్వ గోదాములలో నింపిన బియ్యం స్టాక్ ఖాళీ చేయకుండా ఇతర ప్రాంతాలకు తరలించడానికి వల్ల హమాలీ కార్మికులు



పని కోల్పోతున్నారు కావున స్టాక్ కాలి చేసి కార్మికులకు పని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము హమాలీ కార్మికుల చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని ఇన్సూరెన్స్ కట్టించాలని ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము ఈ సమ్మెకు యాజమాన్యమే బాధ్యత వహించాలని చెప్పుతూ ఈ సమ్మె నోటీసును అడిషనల్ కలెక్టర్ సివిల్ సప్లై వరంగల్ కు మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కి అందజేయడం జరిగినది.ఈ చర్చలలో రైస్ మిల్లర్స్ తరపున శ్రీ రవీందర్ రావు కోటేశ్వరరావు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.కార్మికుల తరపున మందాటి శ్రీనివాస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రగసాల సుమన్ ఐ ఎఫ్ టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి. బొమ్మగాని సతీష్ మూసుకు నరసయ్య మేకల రమేష్ ఈదుల రవి గంట రమేష్ నాగలి శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మకూరులో ఆరైవ్ లైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం ఆత్మకూరు ప్రధాన కేంద్రంలో "ాూతీతీఱజవ ఖఱఙ ాూశ్రీఱజవ" రోడ్ సేఫ్టీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఈస్ట్ జోన్ డీసీపీ అంకీత్ కుమార్ , ఏసీపీ పార్కల్ శ్రీ సతీష్ బాబు , మణీషా నెహ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు సభను ఉద్దేశించి మాట్లాడి రోడ్డు ప్రమాదాల నివారణ, రహదారి భద్రతా నియమాలు, హెల్మెట్ ధరించే అవసరం ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు. ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ఐదుగురు ప్రజలకు హెల్మెట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించేందుకు ఆత్మకూరు పోచమ్మ ఆలయం నుండి గూడెఫడ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్,ఎస్ఐ తిరుపతి , ఎస్ఐ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.



## కోటగిరి మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్

**కోటగిరి, ఫిబ్రవరి 24 నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని సర్పంచ్ బర్ల మధుకర్ తెలంగాణ రాష్ట్రంలోని భారీ మెజార్టీ సాధించి ఘనత ఆయనకు దక్కింది. ఇదంతా పోచారం శ్రీనివాస్ రెడ్డి అండదండలతోనే గ్రామాన్ని అభివృద్ధి చేనుకు తోడ్పడుతానని ఆయన ఆమె ఇచ్చారు కోటగిరి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మధుకర్,ఉపాధ్యక్షుడు కొర్ర రవి,సెక్రెటరీ :షేక్ గౌస్ , కోశాధికారి,; పుప్పల చిన్న గంగారం,సలహాదారులు: రొట్టె పుష్పవతి, పడిగల ఇర్వంత్ పటేల్, వెల్లంకి సీతా కుమారి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గ మాజీ స్పీకర్ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అండదండలతోనే గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.







## పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా?

### - భూదాన్ భూముల్లో ప్రభుత్వ చర్య దుర్మార్గం
### - ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 24:**



నగర శివారులోని భూదాన్ భూముల్లో పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కూల్చి వేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండిచారు. అక్కడ నివాసముంటున్న సుమారు 600 పేద కుటుంబాలపై వందలాది మంది పోలీసులు, పదుల సంఖ్యలో జేసీబీలు, ట్రాక్టర్లతో తెల్లవారు జామున్నే దాడి చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అని ప్రగల్బాలు పలికే కాంగ్రెస్ నేతలు.. పేదల ఇల్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ, న్యాయపరంగా పోరాడుతున్న పేదలపై ప్రభుత్వం దుర్మార్గంగా విరుచుకుపడటం ద్వారా కాంగ్రెస్ అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గుడిసెల తొలగింపును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధితులకు అండగా ఉంటామని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలపై నిజంగా సానుభూతి ఉంటే తక్షణమే అక్కడి అర్హులైన పేద కుటుంబాలకు పట్టాలు మంజూరు చేయాలని వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.

## విద్యుత్ ఘాతానికి గురైన మహిళా బాధితురాలిని పరామర్శించిన బీఆర్ఎస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెంట లచ్చమ్మ అనే మహిళ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురైంది. తీవ్రంగా గాయపడిన ఆమె ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మంగళవారం ఆసుపత్రికి చేరుకున్నారు. బాధితురాలిని కలిసి, ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించిన మనోహర్ రెడ్డి, లచ్చమ్మ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



## ఇంటర్, టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ సేవలు

### హాల్‌టిక్కెట్ చూపిస్తే కోరిన చోట స్టాప్

**హైదరాబాద్,ఫిబ్రవరి24 నీలగిరి వార్త**

పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పదో తరగతి, ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు చూపిస్తే కోరిన చోట బస్సు ఆపేలా వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు జరగనుండటంతో.. పరీక్షల సమయంలో అదనంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకున్నట్టు ఆర్టీసీ అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు బస్సుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో స్టాప్ లేకున్నా.. కోరిన చోట బస్సులు ఆపి విద్యార్థులను దింపేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

# భూమిని ఆక్రమించి,బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

నా భర్తకు యాక్సిడెంట్ అయిందని ఏడు గుంటల భూమిని కౌలుకు ఇచ్చినందుకు మాభూమి వాళ్లదే అంటున్నారని దీనిపైన జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బూర్గుల్ గ్రామానికి చెందిన టేక్మాల్ మమత. కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామానికి చెందిన టేక్మాల్ మమత ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టేక్మాల్ మమత మీడియాతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం నా భర్తకు యాక్సిడెంట్ కావడం జరిగిందని, నాభర్తకు యాక్సిడెంట్ అయిన తర్వాత మా చిన్నమ్మ సత్తేల్లి సాయవ్వ సర్వే నంబర్ 654/1/7 గల సర్వే నెంబర్లో 7గుంటల భూమి కలదని , అట్టి భూమిని కౌలుకి ఇస్తే పంట పండిన తర్వాత చెరిసగం వరి ధాన్యం తీసుకుందామని చెప్పడంతో మా చిన్నమ్మకు కౌలుకు ఇవ్వడం జరిగిందని, నా భర్త సుధాకర్ మృతి చెందిన తర్వాత మా యొక్క 7 గుంటల భూమిని మాకు ఇవ్వమంటే నేను ఇవ్వను ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి, ఏం చేసుకుంటావో చేసుకోమని మా చిన్నమ్మ సాయవ్వ, అతని కూతురు దుర్గామణి, అతని అల్లుడు సాయిలు భయభ్రాంతులకు



గురి చేస్తున్నారని, నాకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని , నాకు సంబంధించినటువంటి 7 గుంటల భూమిని నాకు ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ గారు అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాను అన్నారు.

## డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన

**కోటగిరి, ఫిబ్రవరి 24, నీలగిరి వార్త ప్రతినిధి.**

నిజామాబాద్ జిల్లా, కోటగిరి మండలం యాద్గార్‌పూర్ మరియు ఎత్తోండ గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు స్పీడ్ కం ఫెర్టిలైజర్ డ్రైల్ డ్రం సీడర్ వాడకంతో నేరుగా వరి విత్తడం, తడి–పొడి పద్ధతి తో ( ఏ డబ్ల్యు డిపైపు) నీటి యాజమాన్యం,జీరో టిలేజ్ మొక్క జొన్న గురించి వివరించారు.

**ఈ ఆధునిక పద్ధతుల ద్వారా:**

పెట్టుబడి భారం తగ్గడంకూలీల ఖర్చు సుమారుగా 8 వేల రూపాయల వరకు ఆదా కావడం సాగు సమయంలో సమయమంతా ఆదా కావడం వంటి ప్రయోజనాలు ఉన్నట్లు వివరించారు.అలాగే భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. మెట్ట మరియు దుక్కి భూముల్లో ఈ పద్ధతులు అనుసరిస్తే, సమయం ఆదా కావడంతో పాటు చీడపీడల నివారణ కూడా సులభంగా చేయవచ్చని వారు వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు ఏరియా మేనేజర్ అరుణ్ కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ప్రశాంత్,చందు ,లక్ష్మణ్ ,అనిల్ సామాజిక సేవ కార్యకర్త తోట శ్రీకాంత్ గ్రామ సర్పంచ్లు షేక్ గౌస్,సూర్యకాంత్, అర్జున్,రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.




## తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ తిరుమల దేవస్థానం శ్రీ గోవిందా సమతే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**కోటగిరి, బాన్సువాడ నియోజకవర్గంలోని**

బీర్కూరు మండలం తిమ్మాపూర్ శివారులోని "తెలంగాణ తిరుమల దేవస్థానం" శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో జరిగిన యజ్ఞంలో సతీసమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి – పుష్ప దంపతులు, పోచారం గారితో కలిసి యజ్ఞంలో పాల్గొన్న పోచారం కుటుంబ సభ్యులు శ్రీ పోచారం శంభురెడ్డి– ప్రేమల , శ్రీ పోచారం సురేందర్ రెడ్డి,శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారిచే భక్తులకు తీర్థ గోష్టి. ధ్వజారోహణం, బలిహారణం, పూర్ణాహుతి అనంతరం మాడవీధుల్లో పెద్ద శేష వాహనంపై స్వామి వారిని ఊరేగించారు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.



## సిద్ధి శ్రీధర్ కు బంజారా యువత ఘన సన్మానం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి వైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధి శ్రీధర్ పై ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ బంజారా యువ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఒక శుభకార్యంలో పాల్గొన్న ఆయనను యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి గౌరవించారు.

**వార్తా ముఖ్యాంశాలు:అభిమాన వెల్లువ:**

శ్రీధర్ అందిస్తున్న సామాజిక సేవలు, యువత పట్ల ఆయనకున్న సానుకూల దృక్పథానికి ముగ్ధులై ఈ సన్మానం చేసినట్లు యువత తెలిపారు. పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో బంజారా యువ నాయకులు శబావత్ గణేష్, కేతావత్ రవి నాయక్, మరియు అనిల్ కుమార్ పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

**స్ఫూర్తిదాయక నాయకత్వం:**

ఎల్లారెడ్డి ప్రాంతంలో వైశ్య సంఘం అధ్యక్షుడిగా ఆయన చేస్తున్న కృషి అందరికీ స్ఫూర్తినిస్తోందని, అంతే కాకుండా ఎనిమిదో వార్డు కౌన్సిలర్ గా గెలిచినందుకు భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు.



## కామారెడ్డిలో వైభవంగా శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతికి ఆరోగ్య పూజ

**నీలగిరివార్త జిల్లాప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీ సర్వదేవ పరంజ్యోతి భగవతి ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.పూజా విశేషాలు అభిషేకం ఉదయం వేళలో అమ్మవారికి శాస్త్రోక్తంగా అభిషేక సేవలు నిర్వహించారు. ఆరోగ్య పూజ మధ్యాహ్నం 11:30 గంటలకు లోక కల్యాణార్థం, భక్తుల ఆరోగ్య ప్రాప్తి కోసం "ఆరోగ్య పూజ – మహానివేదన" కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. సామూహిక కుంకుమార్చన ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మహిళా భక్తులందరితో సామూహిక కుంకుమార్చన చేయించారు.అన్నప్రసాద వితరణపూజా కార్యక్రమాల అనంతరం సుమారు 300 మంది భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, పట్టణ ప్రజలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ భగవాన్ ఆలయ నిర్వాహకులు యువ నాయకులు ఎర్రం విజయ్ గుప్తా పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ప్రభుత్వ విప్ ఆది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్ ఆది శ్రీనివాస్‌ను అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై ఆశీర్వాదం అందించారని విప్ పేర్కొన్నారు అదేవిధంగా వేములవాడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విప్ ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు అని తెలిపారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కర్నేటి సాయి రెడ్డి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్, ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని వైద్య ఆరోగ్య సిబ్బంది సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా తెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం (హెచ్1) అప్లికేటెడ్ ×చీఖజ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా ఎం.డి అజీజ్, ప్రధాన కార్యదర్శిగా తోట రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా జనార్ధన్, కోశాధికారిగా వెంకటరమణ మరియు లీగల్ అడ్వైజర్ గా అబూజార్ అహ్మద్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు ఎవీూఎజు(ఎ1) గౌరవ అధ్యక్షులు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది రషీద్, రవి, లక్ష్మి, జ్యోతి, శ్రీధర్, రవీందర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అఫ్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శనగర్ అయ్యోరువాడలో నీటి సమస్యకు తక్షణ పరిష్కారం.!!

- ఈదునూరి హరిప్రసాద్ చొరవతో ప్రజలకు అందిన తాగునీరు.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:**

**ఫిబ్రవరి 24 :**

మజీద్ కార్నర్ నుండి లింగాపూర్ వరకు కొనసాగుతున్న మెయిన్ రోడ్ వెడల్పు పనుల సమయంలో వాటర్ పైప్‌లైన్ పగిలిపోవ డంతో ఆదర్శనగర్‌లోని అయ్యోరువాడ ప్రాంతానికి మంచినీటి సరఫరా నిలిచి పోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను కాలనీ వాసులు ఈదూనూరి హరిప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. సమస్య తీవ్రతను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారులు స్పందించి ట్యాంకర్ ద్వారా మంచినీటిని తెప్పించి అయ్యోరువాడలో ప్రతి ఇంటికి నీటిని సరఫరా చేశారు. దీంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ సందర్భంగా జాప్యం లేకుండా నీటిని అందించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,నగర మేయర్ మహంకాళి స్వామి, రామగుండం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ కి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నందుకు మున్సిపల్ అధికారులను కూడా అభినందించారు.







## కోటగిరి లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మోతి బిందు శిబిరం

**కోటగిరి/ పోతంగల్, నీలగిరి వార్త**

పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో మంగళవారం కోటగిరి లయన్స్ క్లబ్ వారిచే ఉచిత మోతి బిందు శివరాంని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 118 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా 20 మందికి మోతి బిందు గుర్తించి బోధన్ లైన్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్, కోటగిరి లైన్స్ క్లబ్ కార్యదర్శి నార్ల శ్రీనివాసరావు, కోశాధికారి గోగినేని హనుమంతరావు, స్థానిక సర్పంచ్ భర్త సంజయ్, ప్రశాంత్, అంకుష్ స్వామి, వైద్య సిబ్బంది హనుమంతరావు ,ఎమ్మార్పీఎస్ పోచీరమ్ తదితరులు పాల్గొన్నారు.



# కోకో రైతులకు శిక్షణ కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో కోకో సాగు చేసే రైతు క్షేత్రాలను జిల్లా ఉద్యాన అధికారి ఎన్ మల్లికార్జున ఉద్యాన అధికారి డి సుధీర్ మంగళవారం సందర్శించి రైతులకు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. వారు రైతులతో మాట్లాడుతూ కోకో పంటలో కొలెటోట్రికమ్ వ్యాధి గమనిఇటీవలి పొగమంచు వాతావరణం మరియు అధిక తేమ వల్ల పంట నష్టం ఎక్కువగా జరుగుతోంది. ఇది కొలెటోట్రికమ్ గ్లోయోస్పోరియోయిడ్స్ అనే శిలీంధ్రం వల్ల కలిగే ఇన్ఫెక్షన్.

**వ్యాధి లక్షణాలు:**

కాయలు మరియు పిందెలు సాధారణ 'విల్ట్' వ్యాధిలా కాకుండా, ఈ వ్యాధి కాయ ఎదుగుదల ఏ దశలోనైనా ఇన్ఫెక్షన్ కాయ పైభాగం (తొడిమ వైపు) లేదా కింది భాగం నుండి మొదలవుతుంది. మొదట చిన్న గోధుమ రంగు మచ్చలుగా ఏర్పడి, వేగంగా కాయ అంతా వ్యాపించి, కాయ నల్లగా మారి ఎండిపోతుంది.

ఆకులపై లక్షణాలు: ఆకులపై బూడిద-గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చల చుట్టూ స్పష్టమైన పసుపు రంగు వలయం ఉంటుంది. వ్యాధి ముదిరే కొద్దీ ఆకులు ఎండిపోయి రాలిపోతాయి. దీనివల్ల మొక్క ఆకులన్నీ కోల్పోయి బలహీనపడుతుంది.

**నివారణ చర్యలు:**

పంట పొలంలో గాలి సరిగ్గా ఆడేలా చూసుకోవాలి. దీనివల్ల వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు. రసాయన చికిత్స: లీటరు నీటికి 1.5 మి.లీ హెక్సాకోనజోల్ కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి. ఈ కార్యక్రమంలో కోకో మాండేలీజ్ కంపెనీ కె. స్వరూప్ , మరియు ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.




# కల్తీ పాలు బాధితులను పరామర్శించిన అమర్జహ బేగ్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు రాజమహేంద్రవరం లో కల్తీ పాలు తాగి చనిపోయిన మరియు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నటువంటి బాధితులని మంగళవారం పరామర్శించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహ బేగ్ మొహమ్మద్ మరియు తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుమోతా సరదా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమర్జహ బేగ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్తీ పాలకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని బాధ్యతలకు మెరుగైన వైద్యం అందించాలని చనిపోయిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆమె డిమాండ్ చేశారు.



# మార్చి 14న జాతీయ లోక్ అదాలత్

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో మార్చి 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు 9వ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ తెలిపారు. మంగళవారం పోలీస్ శాఖతో లోక్ అదాలత్ పై సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల వారీగా ఎన్ని కేసులు పెండింగ్లో ఉన్నాయి ఎన్ని కేసులు రాజీ గుర్తించారు రాజీ పడ్డదగిన అన్ని కేసులను ఎక్కువ కేసులను రాజీ చేయవలసిందిగా కోరారు . 9వ అదనపు జిల్లా జడ్జి ఏం అనురాధ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకుని విలువైన సమయం డబ్బును ఆదా చేసుకోవాలనిరాజీ మార్గేమే రాజ మార్గం అన్నారు. ఎక్కువ కేసులు రాజీ చేసుకొని కోర్టు కు సహకరించ లని అన్నారు. కోర్ట్ ల లో ప్రీ సిట్టింగ్ లు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమీవేశం లో సీనియర్ సివిల్ జడ్జి. జి. వి. య ల్. సరస్వతి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి జి. సాయికృష్ణ పోలీస్ సిఐలు ఎస్ఐలు ప్రోహిబిషన్ శాఖ పోలీసులు కోర్టు కాన్స్టేబుల్స్ పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులు సామాజిక సేవలో ముందుంటారు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : సమాజంలో అవసరతలను గుర్తించి వివిధ సహాయ సహకారాలు అందించడంలో ఆర్యవైశ్యులు ముందు ఉంటారని వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు కోన శ్రీనివాసరావు ను ఘనంగా సత్కరించుకోవడంతోపాటు కోన శ్రీనివాసరావు భాగ్యలక్ష్మి దంపతుల 31వ వివాహ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు 1500 లీటర్ల వాటర్ ట్యాంక్ ను, కొవ్వూరు మండలం వేములూరు గ్రామంలోని ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేందుకు స్టీలు కంచాలను బహుమతులుగా అందించారు. ఈ సందర్భంగా కొవ్వూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాష్ట్ర వైశ్య ఫెడరేషన్ కార్యదర్శి నాళం శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవ అనేది అనంతమైనదని సమాజానికి సేవలు అందించే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా విభిన్న సేవలందిస్తూ ఆర్యవైశ్యులందరికీ ఆత్మీయుడుగా ఆదర్శప్రాయుడిగా నిలిచిన వ్యక్తి కోన శ్రీనివాసరావు అని అన్నారు వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర



కార్యవర్గం లో కొవ్వూరు ఆర్యవైశ్యులకు అవకాశం కల్పించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర సహాయక కార్యదర్శి ఉప్పల శ్రీవల్లి కాకి అనిల్ సూర్య కంకటాల రాంబాబు ఎంబీఎస్ ప్రసాద్ పుల్లెపర్ శ్రీనివాస్ గ్రంధి ప్రవీణ్ కుమార్, కంకటాల గణపతి, పాండురంగారావు వలివేటి ప్రసాద్ గంగాధర్ మణికంఠ తదితర ఆర్యవైశ్య సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలపై రీలే నిరాహార దీక్షలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : అంగనవాడిలకు కనీస వేతనం పెంచాలని, పెండింగ్ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్స్ చేసి మెయిన్ సెంటర్ గా మార్చాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ సెలవు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండో రోజు రిలే నిరాహార దీక్షలు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది.

ఈ ధర్నాకు అంగనవాడి యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు విజయ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మాణిక్యంబ మాట్లాడుతూ 2019 నుండి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచలేదన్నారు ఐ సి డి ఎస్ కి బడ్జెట్ అంగన్వాడీలకు వేతనం పెంచకపోవడం దారుణం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీలకు తీవ్రమైన అన్యాయం చేసింది స్త్రీ శిశు సంక్షేమ శాఖకు కేవలం 4259లో కోట్లు కేటాయించారు ప్రస్తుతం అవసరాలకు ఈ బడ్జెట్ కేటాయింపు సక్రమంగా లేదన్నారు పౌష్టికమైనటువంటి ఆహారానికి కూడా ఈ బడ్జెట్ సరిపోతుంది అంగనవాడీలకు పెరుగుతున్న ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని 42 రోజులు చారిత్రాత్మకమైనటువంటి సమ్మెను నిర్వహించారు ఈ సందర్భంగా 2024లో జూలైలో వేతనాలు పెంచుతామని రాతపూర్వకంగా మినిస్ట్రీ ఇచ్చిన ఈ బడ్జెట్లో పెంచకపోవడం దారుణం అన్నారు.రాష్ట్రంలో ఇటీవల కొన్ని మినీ సెంటర్లు మెయిన్ సెంటర్ గా అప్డేట్ చేశారు ఇంకా కొంతమంది అర్హతకు ఉన్న మెనీ వర్కర్లకు 10వ తరగతి పాస్ మెయిన్ సెంటర్ కి అప్డేట్ చేయలేదు రాష్ట్రంలో మరో 1810 మినీ సెంటర్లో క్వాలిఫై లేదని మెయిన్ సెంటర్ గా మార్చకపోవడం దుర్మార్గమన్నారు మెనీ వర్కర్స్ కు పని హెల్పర్ గా పనిచేస్తుందన్నారు 2024 లో మార్చిలో అంగన్వాడీలకు గ్రాడ్యుటి అమలు




చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారు అయితే నేటికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయడానికి గైడెన్స్ మాత్రం రూపొందించకపోవడం దుర్మార్గమన్నారు 2025లో డిసెంబర్ తర్వాత కొంతమందిని కూడా రిటైర్మెంట్ అయ్యారు మరి కొంతమంది సర్వీస్ లో ఉండి చనిపోయారు వారికి ఎటువంటి బెనిఫిట్ రాలేదన్నారు రూరల్ లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కాకపోవడం బాధాకరమన్నారు.. సంక్షేమ పథకాలు అన్నిటినీ అమలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమస్యల పరిష్కారం కావాలని అన్ని ప్రాజెక్టుల దగ్గర రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తా ఉన్నాం అదేవిధంగా కలెక్టరేట్ వద్ద ఈనెల 23 నుంచి 27 వరకు ఆందోళన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ సమస్య పరిష్కారం కాకపోతే మార్చి రెండో తేదీన విజయవాడలో జరిగే మహాధర్నాల జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అండ్ హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ బ్రహ్మమ్మ,వి .గంగారత్నం, జి సుశీల . ఎస్అరుణ కుమారి, సిహెచ్ నాగజ్యోతి . ఎం మంగతయారు ఎస్.దివ్య నాయకత్వం ఆధ్వర్యంలో ప్రాజెక్టులో 9 సెక్టార్ల నుండి 80 మంది రిలే నిరాహార దీక్షలోపాల్గొన్నారు.

# భరత్ రామ్ ని కలిసిన తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

రాజమహేంద్రవరం, జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎం చేయడమే మనందరికీ లక్ష్యమని, ఆ దిశగా పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలంతా ఇప్పటికే విరక్తి చెందారన్నారు. మంగళవారం రాజమండ్రిలో మార్గాని భరత్ రామ్ స్వగృహంలో కొవ్వూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు తోట రామకృష్ణకు వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నియమించిన నేపథ్యంలో పదవి లభించిన తొలి దశలో మార్గాని భరత్ రామ్ ను రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మార్గాని భరత్ రామ్ కి సాలువా కప్పి పుష్పగుచ్చాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా తోటరామకృష్ణ మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల ఇన్చార్జిలను పార్టీ ఆదేశాల మేరకు కలవడం జరిగిందని, వైయస్ఆర్సీపీ పార్టీ అభివృద్ధికి పార్టీ శ్రేణులు అందరితో కలిసి కృషి చేస్తానని, తనకిచ్చిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం పీఠం అధిరోహించే విధంగా పార్టీ శ్రేణుల అందరితో కలిసి పని చేస్తానని తోట రామకృష్ణ ఈ సందర్భంగా భరత్ రామ్ తో అన్నారు. ఈ సందర్భంగా బీసీ



జేఏసీ ఉభయ రాష్ట్రాల అధ్యక్షులు సీనియర్ నాయకులు మార్గాని నాగేశ్వరరావుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# దత్తత తీసుకున్నారు అధికారులు పట్టించుకోవటం లేదు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి సాక్షాత్తు ముఖ్యమంత్రి తన భుజం మీద చేయి వేశి భరోసా చెబితే తనంత అదృష్ట వంతుడు మరెవరూ లేరని పడ్డ ఆనందం ఆవిరి అయిపోయిందని, ఉన్న ఇంట్లో లేకుండా బయట పాక లో నివసిస్తున్న పరిస్థితి ఎదుర్కొంటున్నానని వాపోయాడు. పేదవారిని ధనవంతులు గా చేయాలని ఎన్డీయే కూటమి ప్రభుత్వం పి.4 పేరిట కార్యక్రమాన్ని చేపట్టి, పలువురు పేదలను దత్తత తీసుకునే కార్యక్రమాలను చేపట్టారు. ఆ దత్తత లో భాగంగా కొవ్వూరు నియోజక వర్గ తాళ్లపూడి మండలం మలకపల్లి లో సనమంద్ర పోసియ్య ను చర్మ కార పింఛను అందించారు. అనంతరం అప్పటి కలెక్టర్ సనమంద్ర ను దత్తత తీసుకున్నారు. అతనికున్న అసంపూర్తి గృహం పూర్తి చేసి వినియోగం లోకి తేవాలని, గోడలకు ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, ఇతరత్రా చేపట్టి ఇవ్వాల్సి ఉండగా, అలానే మిగిపోయింది. ఇంకా కొన్ని పనులు నిధులు మంజూరు అయితేనే చేస్తామని అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అంతే కాక పెరట్లో మట్టి లెవెలింగ్ కి పోయాలి. ఇది కాక ఆర్థికంగా నిలదొక్కు కొనేందుకు చెప్పులు కుట్టి అమ్ముకునే బడ్డీ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇవన్నీ అధికార గణం చూసుకోవాల్సిన విషయాలు. ముఖ్య మంత్రి తన ఇంటికి రావటం తో గ్రామం లో కొంత మందికి దూరమయ్యానని, ఎడిగా సహాయం అడిగినా పట్టించుకోవటం లేదని, తను త్రిశంక స్వర్గం లో ఉన్నానని, ఇల్లు నిర్మాణం పూర్తవ్వక పురి పాకలోనే వుంటున్నానని, ఎవరు ఆదుకుంటారా అనే ఎదురు చూపులు తోనే సరిపోతొందని, ఈ మేరకు తన ఇబ్బందులు పోసియ్య తెలిపాడు. ఇకనైనా ఆ పేదవాడి ఆశ తిరుతుందేమో చూడాల్సి ఉంది.



# ఎస్సీ కార్పొరేషన్ కర్నూలు జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసిదేవి ని మర్యాద పూర్వకంగా కలసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆం.ప్ర స్టేట్ డైరెక్టర్ టి.అంజినయ్య





**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 24 నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు స్టానిక ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్ నందు షెడ్యూల్డు కులముల సేవా సహకార సంఘము ఎస్సీ లబ్ధిదారులకు ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి, మరియు భూమి కొనుగోలు పథకము పథకముల ద్వారా లబ్దిపొందిన లబ్దిదారులకు వడ్డీ మాఫీ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సెంట్రల్ గవర్నమెంట్ ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కే ఎఫ్ డి సి, ల్యాండ్ పర్చేస్ స్కీము ద్వారా తీసుకున్న లబ్ధిదారులకు వడ్డీ లేకుండా వన్ టైమ్ సెటిల్మెంట్ ( ఓ టి ఎస్ ) పథకంపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసిదేవి కీలక వివరాలను వెల్లడించారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు వడ్డీ భారం లేకుండా అసలు మాత్రమే చెల్లించే సువర్ణావకాశం లభిస్తుంది.31 ఆగస్టు 2025 నాటికి పేరుకుపోయిన మొత్తం వడ్డీని ప్రభుత్వం పూర్తిగా మాఫీ చేస్తోంది.ఋణగ్రస్తులు తమ రుణానికి సంబంధించిన కేవలం అసలు మొత్తాన్ని ఏప్రిల్ 2026 లోపు చెల్లించి రుణ విముక్తి పొందవచ్చు.గతంలో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించలేకపోయిన ఎస్సీ వర్గానికి చెందిన అభ్యర్థులు,ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఇబ్బందులు పడిన వారికి ఇది గొప్ప అవకాశం.పూర్తి వివరాలు మరియు చెల్లింపు ప్రక్రియ కోసం ఆయా జిల్లాల్లోని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్ని ( ఏ.పీ ఓ.బి.ఎం.ఎం.ఎస్) ద్వారా, లేదా ఎస్సీ కార్పొరేషన్ ఆఫీస్ నందుసంప్రదించవలసి ఉంటుంది. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ద్వారా కర్నూలు జిల్లాలోని ఉన్న ఋణగ్రస్తులందరికీ అవగాహన పరిచి, లోన్లు రికవర్ ద్వారా తెలియజేయాలని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి తులసిదేవి గారు సెంట్రల్ గవర్నమెంట్,స్టేట్ గవర్నమెంట్ ఇచ్చిన లోన్స్ తీసుకున్న ఋణగ్రస్తులకు ఋణ బకాయిలను ప్రభుత్వం నుంచి వచ్చిన ఈ సదావకాశంను ఈ ఏప్రిల్ మాసం 2026 చివరి లోపల వడ్డీ లేకుండా వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా ఋణ విముక్తులు అవ్వాలని తమరి సంస్థ ద్వారా కూడా తెలియజేయాలని కోరారు. ఏప్రిల్ లేదా మే నెలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొత్త రుణాలు మంజూరు యాక్షన్ ప్లాన్ రెడీ అవుతున్నది. కొత్తవారికి అవకాశం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పుడు తీసుకున్న రుణగ్రహితులందరూ అప్పు చెల్లిస్తే గాని కొత్త లోన్లు మంజూరు అవడంలో ఎక్కువ యూనిట్లు సాధించడానికి మనకు అవకాశం ఉంటుంది అని ఈడి తులసిదేవి గారు లబ్ధిదారులకు తెలియపరచడం జరిగింది.తదనంతరం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ డైరెక్టర్ టి.అంజినయ్య గారు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కి పూల బొకే, శాలువాతో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. తదనంతరం ఎస్సీ కార్పొరేషన్ స్థానిక బస్టాండ్ ఆవరణములో భవనాలను ఎస్సీ లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి వాళ్ళు సకాలంలో బాడుగలు చెల్లిస్తున్నారా లేదా వాళ్లు నిజమైన లబ్ధిదారులేనా అని వాటిని పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఏఈఓ విజయలక్ష్మి,కె.గంధర్వాచారి,డిక్కీ కోఆర్డినేటర్ దిలీపు,స్టానిక ఎంపీడీవో ఆఫీస్ ఎ.వో బంగారమ్మ,రాముడు, హ్యూమన్ రైట్స్ వాలంటీర్స్ ప్రాణేష్,పందికోన.ఈరన్న,లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# బస్టాండ్ నుండి బస్సులు రాకపోకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండల కేంద్రమైన తాళ్లపూడి లో ప్రయాణికుల కొరకు పంచాయతీ కార్యాలయం వద్ద 10 సంవత్సరాల క్రితం నిర్మించిన బస్ స్టాండ్ ను వినియోగం లోకి తేవాలని అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎప్పటి నుండో తాళ్లపూడి లో బస్టాండ్ గా పిలువబడే బస్ లు అపే ప్రదేశం లో నే బస్ లు ఎక్కుతున్నారు. కొత్త బస్టాండ్ లో బస్ లు రాకపోకలు జరగాలని కొవ్వూరు ఆర్టీసీ మేనేజర్ నాయక్ రెండు రోజులు గా ఒక కంట్రోలర్ ను ఏర్పాటు చేసి బస్ లు నిలుబుధల చేయిస్తున్నారు. కంట్రోలర్ శేఖర్ బస్ రాకపోకలును పరిశీలిస్తున్నారు. ఇంత కాలానికి బస్టాండ్ వినియోగం లోకి తీసుకు రావటం అభినంద నీయం. కచ్చితంగా బస్టాండ్ వినియోగం లోకి రావాలంటే పాత బస్టాండ్ లో బస్ లు ఆపకుండా, కేవలం బస్ దిగే వారికి ఎక్కడైనా అనుమతిస్తూ, బస్ ఎక్కాలంటే బస్టాండ్ లోనే ఎక్కాలని నిబంధనలు అమలు చేస్తే పూర్తి స్థాయి లో బస్టాండ్ వినియోగం లోకి వస్తోందని పలువురు భావిస్తున్నారు .



# వినియోగదారులకు షాకిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

## - నిర్లక్ష్య నిర్వాకంతో ప్రజలకు ముప్పు తిప్పలు
## - పైసలు పడితేనే పనులు లేదంటే వేధింపులు

**విశాఖ/మధురవాడ**

**నీలగిరి వార్త ఫిబ్రవరి 24:**

ఏపీఈపిడిసిఎల్ మధురవాడ మూడవ జోన్ విద్యుత్ అధికారులు, సిబ్బంది వ్యవహార తీరు, లంచాల వేధింపులపై సర్వత్రా అసహనం వ్యక్తమవుతుంది. విద్యుత్ సమస్యలపై వచ్చే వినియోగ దారుల ఫిర్యాదులపై సిబ్బంది నిర్లక్ష్యం సమాధానాలు ఇక్కడ నిత్యకృత్యం అవుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఉదాహరణకు విద్యుత్ మీటర్ సాంకేతిక లోపంతో సరిగ్గా పని చేయక పోయినా, ఆకస్మాత్తుగా ఎక్కువ యూనిట్లు చూపినా వినియోగదారులదే తప్పు అన్నట్లు వీరి వ్యవహారం ఉందని వాపోతున్నారు. అలాగే వీరు మీటర్ల రీడింగు సమయానికి వచ్చి తీయక పోయినా వినియోగదారులదే భాద్యత అన్నట్లు ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వివిధ కారణాలతో విద్యుత్ బిల్ సకాలంలో చెల్లింపులు జరగపోతే మరుసటి రోజే ఫీజు పట్టుకు పోతున్నారని, ఆనక బిల్లు కట్టాక కూడా వంద రూపాయలు అదనంగా కలిపి చెల్లించాలని షరతు పెడుతున్నారని ప్రజలు గోగ్గోలు పెడుతున్నారు. అలాగే మీటర్లు పని చేయక పోతే సిబ్బందికి నచ్చిన విధంగ బిల్ వేస్తూ అది ఏమిటి అని ప్రశ్నిస్తే... అది అంతే! అంటూ విసుర్లు, కట్టకపోతె మీటర్ పీక్కు పోతామని సిబ్బంది బెదిరింపులకు దిగుతున్నారని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదేమి చోద్యం అని నిలదీస్తే ఇష్టం ఉన్న చోట ఫిర్యాదు చేసుకొండి అని నిర్లక్ష్య సమాధానమే వస్తుందని అంటున్నారు.మీటర్లో సమస్య ఉందేమో అని అడిగితే 'అన్ని జబ్బులకూ ఓకే మాత్ర' లా మీటర్ టెస్టింగ్కి పంపించాలంటున్నారని , మీటర్ లో లోపం ఉంటే కట్టిన డబ్బులు తదుపరి నెల బిల్ లో జమ అవుతాయి అని ఉచిత సలహా పారేస్తున్నారు , కానీ నిజమైతే కట్టిన డబ్బు తిరిగి జమ అయిన దాఖలాలు లేవని అంటున్నారు. దీనితో ఏమి చెయ్యాలో పాలుపోక చేతిలో చమురు వదిలించుకొని ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. క్రొత్తగా విద్యుత్ మీటర్ దరఖాస్తు చేయాలంటే



ఇంటి పన్ను ఉండాలని షరతులు పెడుతున్నారని అంటున్నారు. ప్రభుత్వ స్థలంలో చాలా ఏళ్ల నుండే నివాసం ఉంటూ మున్సిపల్ టాక్స్ బుక్ లో డోర్ నంబర్ తో సహ చూపినా ఇందులో మీ పేరు లేదని...దీనికి మీటర్ రాదని... లంచాల కోసం తాత్సారం చేసి తిప్పుతున్నారని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం మౌలికవసతులు కల్పించడం కోసం హోల్డర్ ఆప్ ది ప్రెమిసెస్ కల్పిస్తున్నా ,ఆపై నోటరి అపడవిట్ ఇచ్చినా వీరు పట్టించుకోవట్లేదని విమర్శలు వినవస్తున్నాయి. కానీ వేలల్లో లంచాలు ముట్ట చెపితే ఏ విధమైన కాగితాలు అవసరం లేకుండానే మరుసటి రోజే మీటర్ బిగించేయటం పక్కా అని విద్యుత్ ఉద్యోగుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏపీఈపిడిసిఎల్సి జోన్ 3 డివిజన్ లో సిబ్బంది వినియోగదారుల పట్ల వ్యాహరిస్తున్న తీరు అత్యంత నిందదాయకమని, రాష్ట్ర విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అధికారులు అవినీతి పాల్పడుతున్న సిబ్బందిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు,వినియోగదారులు కోరుతున్నారు.

# శ్రీ మఠం లో ఘనంగా శ్రీ రాఘవేంద్ర స్వామి పుట్టిన రోజు వేడుకలు

**మంత్రాలయం, ఫిబ్రవరి 24 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో శ్రీ గురు వైభోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రోజున శ్రీ మఠంలో శ్రీ రాఘవేంద్ర స్వామి పుట్టినరోజు వేడుకలను శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఘనంగా ప్రారంభించారు. తెల్లవారుజామున మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతులు ఇచ్చి పంచామృత అభిషేకం నిర్వహించారు.ఇందులో భాగంగా వందలాదిమంది సంగీత విద్వాంసులు ఏకగ్రీవంగా సంకీర్తనలను ఆలకించి భక్తి వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం శ్రీ మఠం ప్రాకారంలో శ్రీ రాయర రథోత్సవం పై బంగారు ప్రతికను ప్రతిష్టించి అశేష జనవాహిని మధ్య ఊరేగించారు.ఈ వేడుకలను తిలకించడానికి కర్ణాటక, తమిళనాడు తెలంగాణ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు భక్తులను ఆశీర్వదించారు.




# ప్రజలకు ఇబ్బంది లేకుండా ఐస్ ఫ్యాక్టరీ నిర్వహించాలి : తహసీల్దార్ సూరిబాబు

**తాళ్లరేవు, ఫిబ్రవరి**

**నీలగిరి వార్త**

మండలంలోని తాళ్లరేవు పంచాయతీ రెడ్డివారి పేట ఎదురుగా ఉన్న గమిని భాస్కర ఐస్ అండ్ కోల్డ్ స్టోరేజ్ పరిశ్రమ ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలని తాళ్లరేవు ఇంచార్జ్ తహసిల్దార్ సూరిబాబు అన్నారు. ఐస్ ఫ్యాక్టరీ ప్రతినిధులు, రెడ్డివారి పేట గ్రామస్తులతో మంగళవారం జరిపిన చర్చలలో ఆయన మాట్లాడారు. 2025 సెప్టెంబర్ 16వ తేదీన గమిని లో అమ్మోనియా గ్యాస్ లీక్ అవ్వడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సుమారు 6 నెలల పాటు పరిశ్రమను అధికారులు నిలుపుదల చేసిన సంగతి విధితమే. ఈ మేరకు మూడు నెలలుగా ఆ పరిశ్రమలో అధికారిక కమిటీ తనిఖీలు నిర్వహించింది. దీనిలో భాగంగా పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ, భూగర్భ జలవనరుల శాఖ లతోపాటు మత్స్య శాఖ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు పరిశ్రమలో 13 రకాల లోపాలు ఉన్నట్లు గుర్తించారని ఇన్చార్జి తహసిల్దార్ సూరిబాబు తెలిపారు. ఈ మేరకు పరిశ్రమ యాజమాన్యం దాదాపు ఆ లోపాలను సరి చేసిందన్నారు. అయితే కంపెనీ వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యాయని, పరిశ్రమ నుంచి విడుదలవుతున్న మురుగునీరు, కాలుష్యం వల్ల గ్రామంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని, పరిశ్రమ చెరువు నుంచి వస్తున్న వ్యర్థ జలాలు ఆ పరిశ్రమ చెరువులో నిల్వ చేయడం వల్ల పక్కనే ఉన్న పంట పొలాలు దెబ్బతింటున్నాయని వ్యవసాయ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు, స్థానిక వార్డు సభ్యులు టేకుమూడి రాంబాబు రెడ్డివారి పేట గ్రామస్తులు దంగేటి వీరప్రసాద్, మట్టపర్తి నాగార్జున, దంగేటి శ్రీనివాస్, ఇళ్ళ మహేశ్వర రావు అధికారులకు తెలిపారు. పరిశ్రమ నుంచి



వస్తున్న వ్యర్థ జలాలు తరలించడానికి డ్రైనేజీ ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అమోనియా గ్యాస్ లీకేజ్ సమయంలో ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నామని గ్యాస్ లీకేజ్ కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటేనే పరిశ్రమ నిర్వహించాలన్నారు. రహదారిపై వాహనాలను నిలుపుదల చేయడమే కాకుండా రొయ్యల ప్యాకింగ్ చేస్తూ వ్యర్థాలను రోడ్డుపై వదిలేస్తున్నారని దీని వల్ల దుర్వాసన వస్తుందని ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామానికి సంబంధించిన స్మశాన వాటిక సర్వే చేసి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వరరావు ఇన్చార్జి తాసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వో వీరబాబు రెడ్డివారి పేట గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదిప్ రెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 24 నీలగిరి వార్త**

మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గ్రామ దేవత మంచాలమ్మ, శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సమేతంగా మొక్కులు తీర్చుకున్న వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదిప్ రెడ్డి ఈయనతో పాటు అడ్వకేట్ బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు. వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి శేష వస్త్రం కప్పి ఫలమంత్రాక్చితలు ఆశీర్వాదించారు.అంతకు ముందు ఐపీ నరసింహ మూర్తి స్వామి వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

